

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఏఐతో ఉద్యోగాలు పోతాయనడం సరికాదు

18




సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో మంగళవారం ప్రభుత్వ శాఖల పనితీరు, ఫలితాలు, లక్ష్యాలు, ప్రణాళికలపై మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## ఇన్ని సవాళ్లు..
# ఇదే మొదటిసారి..!

**గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది**

- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులనూ మళ్లించారు
- 2047నాటికి 15శాతం వృద్ధిరేటు మన లక్ష్యం
- తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలి
- నాతోపాటు డిప్యూటీ సీఎం పవన్, ఎన్డీయే ఆలోచనా అదే
- ఫైళ్ల క్లియరెన్స్ రేటింగ్‌లు.. వ్యక్తులను ఎత్తి చూపడానికి కాదు
- మరింత సమర్థవంతంగా పని చేసేందుకే..
- మాటలు చెప్పి ప్రజలను ఏమార్చే పాలకులు కనుమరుగు
- మంత్రులు, అధికారులుగా ప్రజలకు మేలు చేసే మంచి అవకాశం
- లక్ష్య సాధనకు సమష్టిగా చిత్తశుద్ధితో పనిచేద్దాం
- మంత్రులు, కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టాను. గత మూడుసార్లు చూడనన్ని సవాళ్లు ఇప్పుడు చూస్తున్నా. అన్ని వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. దెబ్బతిన్న వ్యవస్థలను సరిచేసి ట్రాక్‌లో పెట్టేందుకు ఎఫెక్టివ్‌గా పనిచేశాం. ఇక స్పీడ్ పెంచాల్సిన తరుణం ఆసన్నమైంది. లక్ష్యాల సాధనకు ప్రభుత్వం పరుగులు తీయడానికి సన్నద్ధం కావాలి.

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2



## అధికార్లూ.. పదండి.. పల్లెలకు!

స్వర్ణాంధ్ర విజన్ సాధనకు ప్రతి శాఖ నిర్దుష్టమైన టార్గెట్‌తో ముందుకెళ్లాలని, ప్రతి ఐఏఎస్ అధికారీ క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలకు సంబంధించి త్వరలోనే గైడ్‌లైన్స్ విడుదల చేస్తామన్నారు.

3

ఉన్నతస్థాయి సమీక్ష పూర్తి కథనాలు లోపలి పేజీలలో..



## వాట్సాప్‌లోనే అన్ని ధృవపత్రాలు

- క్యూఆర్ కోడ్ సహిత డిజిటల్ రేషన్ కార్డులివ్వబోతున్నాం
- శాఖలన్నీ డేటా లేక్‌తో అనుసంధానం కావాలి
- ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్ వెల్లడి

3



## రూ.2,458కోట్ల పెట్టుబడులు

- ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఎంవోయూలు
- పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్

5

## మద్యం ఆదాయానికి గండిపడదు

- 14శాతం మార్జిన్ పెంపుతో ప్రభావం ఉండదు
- గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

5





## నవ్విపోదురుగాక
# నాకేటి సిగ్గు?

- మళ్లీ చిల్లర రాజకీయాలు
- ఉనికి కోసం మాయల మరాఠీ వేషాలు

అజ్ఞాతం నుండి అకస్మాత్తుగా మీడియా తెరపైకి వచ్చి బుసలు కొడుతోంది వైసీపీ మాయల మరాఠీ విడదల రజని. తన కుటుంబం, వైసీపీ కుటుంబంపై పిడుగులు కురిపిస్తున్న వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరికలు చేస్తోంది. చేసిన పాపాలను కప్పిపుచ్చుకోడానికి.. మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావుపై విడదల రజని ఎగిరెగిరి పడుతోన్న వైనం విస్మయానికి గురిచేసేదే. మీడియా ఎదుట హావభావ విన్యాసాలతో కొత్త డ్రామాను రక్తి కట్టించడానికి విడదల రజని చేస్తోన్న ప్రయత్నాలు విమర్శల పాలవుతున్నాయి.

4


చైతన్యరథం



సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం.

# ఇన్ని సవాళ్లు ఇదే మొదటిసారి!

- గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది
- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను మళ్లించారు
- 2047నాటికి 15శాతం వృద్ధిరేటు మన లక్ష్యం
- తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలి
- నాతోపాటు డిప్యూటీ సీఎం పవన్, ఎన్డీయే ఆలోచనా అదే
- ఫైళ్ల క్లియరెన్స్ స్థానాలు.. వ్యక్తులను ఎత్తి చూపడానికి కాదు
- మరింత సమర్థవంతంగా పని చేసేందుకే..
- మాటలు చెప్పి ప్రజలను ఏమార్చే పాలకులు కనుమరుగు
- మంత్రులు, అధికారులుగా ప్రజలకు మేలు చేసే మంచి అవకాశం
- లక్ష్య సాధనకు సమష్టిగా చిత్తశుద్ధితో పనిచేద్దాం
- మంత్రులు, కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): 'ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టాను. గత మూడుసార్లు చూడనన్ని సవాళ్లు ఇప్పుడు చూస్తున్నా. అన్ని వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. దెబ్బతిన్న వ్యవస్థలను సరిచేసి ట్రాక్‌లో పెట్టేందుకు ఎఫెక్టివ్‌గా పని చేశాం. ఇక స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉంది' అని ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో మంత్రులు, కార్యదర్శులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పని తీరు, ఫలితాలు, లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చించారు.

### ఉత్తమ పాలసీల రూపకల్పన, అమలు బాధ్యత మనదే

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు నిచ్చారు. ఎప్పుడూ ఇలాంటి మ్యాండేట్ రాలేదు. గత ఐదేళ్ల విధ్వంస పాలనకు విసుగుచెంది కొత్త ఆశలు, ఆకాంక్షలతో ప్రజలు ముందుకొచ్చి కూటమికి ఘన విజయం అందించారు.వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి 3 నెలకు ఒకసారి కలెక్టర్లతో సమావేశం పెడుతున్నాం. పాలసీలు తయారు చేస్తాం... వాటిని సక్రమంగా అమలు చేయాల్సిన పాలకులుగా మనపై బాధ్యత ఉంది. ఇతరులపై ఆధారపడితే కొత్త ఆలోచనలు రావు. నేను ప్రతి ఒక్క గంటా లెక్కిస్తున్నాను. 90 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పథకాల అమలకు ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారని చంద్రబాబు అన్నారు.

### 15శాతం వృద్ధి రేటుతో అగ్రభాగాన రాష్ట్రం

స్వర్ణాంధ్ర విజన్-2047ను మీ సహకారంతో విడుదల చేశాం. వికసిత్ భారత్ 2047 ద్వారా ఏం చేయబోతోందో కేంద్రం తెలియజేసింది. 2047నాటికి రాష్ట్రం అగ్రభాగాన ఉండేందుకు రాష్ట్రం చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ మనం కూడా డాక్యుమెంట్ విడుదల చేశాం. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. సమర్థవంతమైన నాయకత్వంలో ప్రభుత్వం కొనసాగితే గ్రోత్ రేట్‌లో మార్పు ఉంటుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. టెక్నాలజీని కూడా శాఖలు విరివిగా ఉపయోగించుకోవాలి. ప్రతి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని ఇల్లు, నీళ్లు, గ్యాస్, టాయిలెట్, ఇంటిపై సోలార్ వంటివి సదుపాయాలు కల్పించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజ్, చెత్త సేకరణ చేసి హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ లక్ష్యంగా ముందుకెళు తున్నాం. అయినప్పటికీ గత పాలన విధ్వంసం వల్ల రెవెన్యూ పెరగడం లేదు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ గ్రోత్ రేట్ మైనస్ 2.94లో ఉంది. ప్రతి సమస్య పరిష్కారానికి పాతపద్ధతుల్లో కాకుండా ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలి. ప్రతి ఒక్కరూ నిత్యం నేర్చుకోవడం అవసరం. అన్నీ తెలుసు అనే అహం ఉండకూడదు. కెపాసిటీ బిల్డింగ్ కోసం కర్మయోగితో ఒప్పందం చేసుకున్నా'మని చంద్రబాబు వివరించారు.

### దస్త్రాల పరిష్కారంలో వేగం పెరగాలి

దస్త్రాల పరిష్కారంలో కొందరు 6 నెలలకు పైగా సమయం తీసుకుంటున్నారు. ఇది ఏవిధంగా సమర్థనీయం.? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దస్త్రాల పరిష్కారంలో వేగం పెంచాలి. ఇటీవల విడుదల చేసిన ఫైళ్ల క్లియరెన్స్ స్థానాలు వ్యక్తులను ఎత్తి చూపడానికి కాదు... మరింత సమర్థవంతంగా పని చేసేందుకు ఈ ర్యాంకులు విడుదల చేశాం. కేంద్ర బడ్జెట్‌ను మంత్రులు, కార్యదర్శులు అధ్యయనం చేసి, ఆయా శాఖలు కేంద్రం నుంచి ఎన్ని నిధులు రాబట్టుకోగలరో చూసుకోవాలి. కేంద్రం బడ్జెట్‌లో ఆయా శాఖలు ఒక్కశాతం నిధులు తెచ్చుకోగలిగినా మార్పు చూపించవచ్చు. మార్చి నెలలోపు అన్ని విభాగాలు శాఖలకు చేయాల్సిన ఖర్చులు చేయడంతోపాటు యూసీలు సమర్పించాలని చంద్రబాబు సూచించారు.

### కమర్షియల్ సాగులో మరింత ప్రోత్సాహం

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఆ అవకాశాలను మనం అందిపుచ్చు కోవాలి. వినూత్న మార్గంలో వ్యవసాయంలో ఏపీ ముందుకెళ్తోంది. ప్రపంచంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా రైతులు కూడా సాగు పద్ధతులు మార్చుకుంటున్నారు. ఆక్వా, హార్టీకల్చర్, పామాయిల్, కాఫీవంటి కమర్షియల్ సాగులో ముందుకెళ్తున్న వారికి ప్రోత్సాహకాలు అందించాలి. ఏఐ, టెక్నాలజీని అన్ని శాఖలు అనుసంధానం చేసుకోవాలి.

1995లో ఐటీని అడాప్ట్ చేసకున్నాం. ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకోవాలి. గృహ, ఆరోగ్యం, జల్‌జీవన్ మిషన్‌వంటి కొన్ని శాఖలు గత ప్రభుత్వంలో విధ్వంసమయ్యాయి. ప్రజలకు తాగునీరు అందించేందుకు కేటాయించిన జల్‌జీవన్ మిషన్ నిధులను గత ప్రభుత్వం మళ్లించింది. శాశ్వతంగా ఇంటింటికీ తాగునీరు అందిచాలన్న లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్ కింద కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారు. జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తి చేసేందుకు కొన్ని రాష్ట్రాలు లక్ష కోట్ల దాకా నిధులు రాబట్టుకున్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047లక్ష్యంలో భాగంగా 15శాతం గ్రోత్ రేట్, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 42 వేల డాలర్ల తలసరి ఆదాయమే లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

### చేతల్లో చూపించేవారికే ప్రజల్లో మనుగడ

1995నుంచి 2024 వరకు ఉన్న సమాచారాన్ని తీసుకుంటే... నాటి ఆలోచనా విధానం, అమలైన పాలసీలతోనే మెరుగైన ఫలితాలు వచ్చాయి. రాబోయే రోజుల్లో భావితరాలు గుర్తించుకునేలా మన పాలసీలు, అమలు విధానం ఉండాలి. ఈ యేడాది మీ శాఖల్లో ఏం చేయబోతున్నారనేది ముందుగానే నిర్ధేశించుకోవాలి.

ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రతి శాఖ పనిచేయాలి. గ్రామ, మండల స్థాయిలో కూడా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాం. నానుంచి గ్రామస్థాయి నాయకుడి వరకు, సీఎస్‌నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది వరకూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. తెలుగుజాతిని నెంబర్ వన్ కావాలన్నది నాతోపాటు డిప్యూటీ సీఎం పవన్, ఎన్డీయే ఆలోచన. మాటలు చెప్పి ప్రజలను ఏమార్చే పాలకులు కనుమరుగవుతున్నారు. చెప్పింది చేసి చూపించే వారే ముందుకు రాగలుగుతున్నారు. చేతల్లో చూపించేవారికే ప్రజల్లో మనుగడ ఉంటుంది. మంత్రులు, అధికారులుగా మీకు ప్రజలకు మేలు చేసే మంచి అవకాశం లభించింది. అనుకున్న లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పని చేద్దాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

## సమస్యలు ఓపిగ్గా వినండి

- ప్రజా సేవకులమన్న భావనతో వ్యవహరించాలి..
- పింఛన్లు పంపిణీ చేస్తున్నా చెడ్డపేరు ఎందుకొస్తుంది?
- దబాయింపులు, దురుసు ప్రవర్తన సహించను..
- కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు హితవు

అమరావతి(చైతన్య రథం): సమస్యలతో ప్రజలు వచ్చినప్పుడువారి బాధలను అధికారులు,సిబ్బంది ఓపికగా వినాలని,అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరొస్తుందని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. సచివాలయంలో పబ్లిక్ పర్సెప్షన్‌పై సమాచార పౌర సంబంధాలశాఖ సంచాలకులు హిమాంశు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు.దీనిపైన సీఎం స్పందిస్తూ ప్రభుత్వంలో కొంతమంది అధికారులు,సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరువల్ల చెడ్డ పేరు వస్తోందన్నారు.పింఛన్లు పంపిణీకి మనం రెండు రోజులు సమయం పెట్టుకున్నామని, అయితే పింఛన్ల పంపిణీలో కొంతమంది లబ్దిదారులతో దురుసుగా ప్రవర్తించడం, దబాయించడంలాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని,దీని వల్ల మంచి చేస్తున్నా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశముందన్నారు. ముందు ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. మనందరం ప్రజలకు జవాబుదారీ అనేది గుర్తుంచుకోవాలని సూచించారు.మనం ప్రజలకు సేవ చేయడానికే ఉన్నామనే భావన మనలో ఉన్నప్పుడు.. ప్రజలతో మనం ప్రవర్తించే తీరు ఒకలా ఉంటుందని, అలాకాకుండా ఇక్కడ నాదే పెత్తనం అనే ధోరణితో వుంటే మన ప్రవర్తన, సమస్యల పరిష్కరించే తీరే భిన్నంగా ఉంటుందన్నారు. మనవద్దకు వచ్చిన వారు తెచ్చిన సమస్యల్లో కొన్ని మనం పరిష్కరించేవి ఉంటాయి, కొన్ని మనం పరిష్కరించలేనివి కూడా ఉంటాయి. అయితే వాటిన్నిటికంటే ముందు ప్రజలు మనవద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, సమస్యలను ఓపిగ్గా వినడం ప్రధానమన్నారు. అధికారుల పనితీరు అంచనా వేయడంలో వారి ప్రవర్తన చాలా కీలకంగా ఉంటుందని, దీన్ని గుర్తుంచుకుని అందరూ పని చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులపట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తిని మదింపు వేయడానికి ఒక వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా వచ్చాక ఏ ఫంక్షనరీ ఏవిధంగా పని చేస్తున్నారని, లోపాలు ఎక్కడున్నాయనేది మనకు ఒక అంచనా వస్తుందన్నారు.మనందరం ప్రజలకు జవాబుదారీ అనేది సదా గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

చైతన్యరథం

# అధికార్లూ.. పల్లెలకు పదండి!

## మంత్రులు, కార్యదర్శులతో వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు ఆదేశం




అమరావతి (చైతన్య రథం): స్వర్ణాంధ్ర విజన్ సాధనకు ప్రతి శాఖ నిర్దుష్టమైన టార్గెట్‌తో ముందుకెళ్లాలని, ప్రతి ఐఏఎస్ అధకారీ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలకు సంబంధించి త్వరలోనే గైడ్‌లైన్స్ విడుదల చేస్తామన్నారు. పర్యటనలకు వెళ్లినప్పుడే నిర్దుష్టమైన, స్పష్టమైన సమాచారం అధికారులకు అందుతుంధని, అధికారులంతా గ్రామస్థాయికి వెళ్లి పరిస్థితిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మంత్రులు, కార్యదర్శులతో మంగళవారం సుదీర్ఘంగా నిర్వహించిన వర్క్‌షాప్ ముగింపులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఫైళ్లు ఆన్‌లైన్ విధానంలోకి వచ్చాక క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పట్టకూడదన్నారు. ఆర్థికేతర ఫైళ్లు వెంటనే క్లియర్ చేయాలని, నెలాఖరకు ఎవరి దగ్గరా ఫైళ్లు పెండింగ్ ఉండకూడదని ఆదేశించారు. జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి రేటు సాధించగలిగితేనే అనుకున్న లక్ష్యాలు సాధించగలమని అంటూ.. ఆ దిశగా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. గ్రీవెన్స్ ఏ శాఖలో, ఏ విభాగంలో ఎక్కువ వస్తే ఆ విభాగం సరిగా పని చేయనట్టు లెక్క అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెవెన్యూ విభాగంలో అర్జీలు ఎక్కువ వస్తున్నాయని, దీనికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణమన్నారు.

ప్రజల సంతృప్తిస్థాయిని అన్ని అవకాశాల ద్వారా పెంచాలని చంద్రబాబు అంటూ.. ప్రజామోదయోగ్యంగా పాలన సాగించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ కర్మయోగి ద్వారా శిక్షణనిస్తే పనితీరు మెరుగవుతుందని అంటూ.. వాట్సాప్ గవర్నెన్స్‌లోనూ అందరూ ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసి అన్ని సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ ప్రకారం ప్రతి శాఖ నిర్దుష్టమైన టార్గెట్‌తో ముందుకెళ్లాలని, ప్రతి ఐఏఎస్ అధకారీ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అందుకు తగిన గైడ్‌లైన్స్ త్వరలోనే విడుదల చేస్తామన్నారు. మార్చిలోపు కేంద్రంనుంచి ఎంత నిధులు రాబట్టుకోవచ్చో అన్నీ రాబట్టుకోవాలని, ఉగాది రోజున పీ-4 కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. హ్యాపీ సండే కూడా ప్రారంభిస్తామని, మనుషుల మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అంటూ.. దీనికి గైడ్‌లైన్స్ రూపొందించాల్సి ఉందన్నారు. మనం చేసే మంచి పనులతోనే సంతోషం కలుగుతుందని, కష్టపడి పని చేసినందువల్ల చాలా విభాగాల్లో ఫలితాలు కనబడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.

# వాట్సాప్‌లోనే అన్ని ధృవపత్రాలు

- క్యూఆర్ కోడ్ సహిత డిజిటల్ రేషన్ కార్డులివ్వబోతున్నాం
- శాఖలన్నీ డేటా లేక్‌తో అనుసంధానం కావాలి
- ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్ని రకాల ధృవపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజలకు సీమ్‌లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న మంచి వేదికని, దాన్ని మరింత ప్రజోపయోకరంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ఆయా శాఖలన్నీ కూడా తమ డేటాను ఆర్టీజీఎస్‌లోని డేటా లేక్‌కు అనుసంధానం చేసి సహకారం అందివ్వాలని కోరారు. వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రేషన్ కార్డుల మొదలు అన్నీ ప్రజలకు సులభంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పౌరులకు డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని, తద్వారా పౌరులు క్యూ ఆర్ కోడ్‌తోనే రేషన్ పొందే సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజాభిప్రాయాన్ని, ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ ద్వారానే మదింపు వేసే అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. అన్ని శాఖలు వాట్సాప్ గవర్నెన్స్‌లో ఇంటిగ్రేటెడ్ అవ్వాలన్నారు. ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సాప్‌లోనే ఆలయంలో దర్శనం, ఆర్జిసేవలు పొందడం, వసతి పొందడం, ట్రాన్స్‌పోర్టేషన్ అన్నీ కూడా అనుసంధానమవ్వాలన్నారు. ఇవన్నీ చేయాలంటే ఆయా శాఖలు తమ ఐటీ విభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకుని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు. అందరి భాగస్వామ్యం, సహకారంతోనే ఇది విజయవంతం చేయగలుగుతామని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

# మహిళలకు వర్క్ ఫ్రమ్ హోం

## ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలకు వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. స్టెమ్ కోర్సు మహిళలకు శు భాకాంక్షలు తెలిపిన సీఎం.. సైన్స్ రంగంలో విజయాలు సాధిస్తున్న మహిళలకు అభినందనలు తెలిపారు. స్టెమ్ కోర్సు రంగాల్లో వృద్ధి అవకాశాలను కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కొవిడ్ అనంతర పరిణామాలు, అందుబాటులో ఉన్న సాంకేతికత 'వర్క్ ఫ్రమ్ హోం ప్రాముఖ్యతను పెంచాయని గుర్తుచేశారు. రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్, నైబర్హుడ్ వర్క్ స్పేస్ వంటి కాన్సెప్ట్‌లు అనువైన ఉత్పాదక వాతావరణాన్ని సృష్టిస్తాయన్నారు. ఇవి వ్యాపారులు, ఉద్యోగులకు సమర్ధవంతమైన ఫలితాలు అందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు మెరుగైన పని, జీవిత సమతుల్యతను సాధించడంలో సహాయపడతాయని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 ఆ దిశగా గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి నగరం, పట్టణం, మండలంలో ఐటీ కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అందుకుతగ్గ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. అట్టడుగు స్థాయిలో ఉపాధిని సృష్టించేందుకు ఐటీ, జీసీసీ సంస్థలకు మద్దతు ఇస్తున్నామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమాలు ఎక్కువ శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాయని తాను విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

# అమరావతికి రూ.11వేల కోట్ల రుణం

## -మంజూరు పత్రాలు అందించిన హడ్కో



అమరావతి (చైతన్య రథం): రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం మంజూరు పత్రాలను సీఆర్డీఏకు హడ్కో అందజేసింది. సీఆర్డీఏ కమిషనర్ కన్న బాబుకు రుణ మంజూరు పత్రాలను హడ్కో అధికారులు మంగళవారం అం దించారు. అమరావతి నిర్మాణానికి రుణ మిచ్చేందుకు ముంబయిలో జరిగిన పాలకమండలి సమావేశంలో హడ్కో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నాలుగు నెలల్లోగా రుణ ఒప్పందం వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌ను హడ్కో అధికారులు కోరారు.

# గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: సీఎం

## అపోహలతో ఆందోళన తగదని హితవు

అమరావతి (చైతన్య రథం): గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడమంటే భారతీయ సంస్కృతిని కాపాడటమేనని సీఎం చంద్రబాబు అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాల పెంపునకు నిరంతరం కృషి చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదని స్పష్టం చేస్తూ.. వారి హక్కులు కాపాడతామన్నారు. పాడేరులో గిరిజనుల నిరసన నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా సీఎం స్పందించారు. "గిరిజనుల విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు నిరంతరం పనిచేస్తున్నాం. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. అరకు కాఫీ సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో జీవోనెం 3 తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వులు రద్దయ్యాయి. దాని పునరుద్ధరణకు కృషి చేస్తాం. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై వారికే హక్కు ఉండాలనే ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలు, అనవసరమైన అపోహలతో ఆందోళన చెందొద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నవ్విపోదురు గాక.. నాకేటి సిగ్గు!

- ఉనికి కోసం మాయలమరాఠీ వేషాలు
- మళ్లీ చిల్లర రాజకీయాలు




**అజ్ఞాతం నుండి అకస్మాత్తుగా మీడియా తెరపైకి వచ్చి బుసలు కొడుతోంది వైసీపీ మాయల మరాఠీ విడదల రజని. తన కుటుంబం, వైసీపీ కుటుంబంపై పిడుగులు కురిపిస్తున్న వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరికలు చేస్తోంది. చేసిన పాపాలను కప్పిపుచ్చుకోడానికి.. మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావుపై విడదల రజని ఎగిరెగిరి పడుతోన్న వైనం విస్మయానికి గురిచేసేదే. మీడియా ఎదుట హావభావ విన్యాసాలతో కొత్త డ్రామాను రక్తి కట్టించడానికి విడదల రజని చేస్తోన్న ప్రయత్నాలు విమర్శల పాలవుతున్నాయి.**

అమరావతి, (చైతన్యరథం) : నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అని అజ్ఞాతం నుండి అకస్మాత్తుగా మీడియా తెరపైకి వచ్చి బుసలు కొడుతున్న వైసీపీ నేతలే ముద్దుగా పిలుచుకునే మాయల మరాఠీ విడదల రజనీ తనకు తన మరిదికి, తన మామకు తన కుటుంబ సభ్యులకు, పనిలో పనిగా వైసీపీ కార్యకర్తలపై పిడుగులు పడిపోతున్నాయని వాటికి కారకులైన వారిపై తనకు రోజులు వచ్చినపుడు విరగ్గొట్టేస్తానని హెచ్చరికలు చేస్తున్న వైసీపీ విరాజ్ఞి విడదల రజని తననెందుకు ఓటర్లు ఇరగదీసి ఓటమి విడిదికి పంపారో గుర్తు లేకనో లేక చేసిన పాపాలను కప్పి పుచ్చుకోవడానికి పడుతున్న తాపత్రయమో మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు పేరు చెప్పి రాణీ మాలినీ అవతారంతో మీడియా ఎదుట హావభావ విన్యాసాలతో గొంతు పెగలకపోయినా చించుకుని మరీ హెచ్చరికలు జారీ చేసేసింది. ఆ దృశ్య కావ్యాన్ని చూస్తున్నంత సేపూ రంగుల చిత్రంలో ఇంపుగా కనిపించినా ఆమె కళ్లెర్ల చేసిన తరుణంలో ఆమె అసలు రూపం అదే కీలుగుర్రంలో రాక్షరూపం తెలిసిన వారంతా గతం గుర్తుకొచ్చి ఒక్కసారిగా గగుర్పాటుకు గురై ఆ రజనీయేనా ఇలా మాట్లాడుతోందని తూ.. తూ.. అంటూ చేతికందిన వీపును చరుచుకున్నారు. చిలకలూరిపేట నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం వరకు అవిశ్రాంతంగా, అప్రతిహతంగా సాగించిన అవినీతి దందా, దౌర్జన్యకాండ అజ్ఞాత వీర తాడేసుకుని మరీ సాగించిన విడదల రజని ఆమె కుటుంబ సభ్యులు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని అవినీతికి పెద్దపీట వేశారు. ప్రతి పనికి లంచం లాగించేశారు. అక్రమ వసూళ్లు, మైనింగ్, ఇసుక అక్రమ రవాణాకు నియోజకవర్గాన్ని కేంద్రంగా చేశారు. రజిని గెలుపొందగానే అక్రమార్జనకు తెరతీశారు. కుటుంబ సభ్యులు ముఖ్యంగా మరిదిగారితో సహా కలెక్షన్ కౌంటర్లు తెరిచేశారు. ప్రతిపక్షాలు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేరుగా ఎన్నోసార్లు ఆరోపణలు చేసినా వైసీపీ అధిష్టానం కాని, ఇటు అధికారులు గాని పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదు. ఇక మంత్రిగా అందలమెక్కగానే అవినీతి అంతు చూసేశారు. చిలకలూరిపేట మండలంలో పసుమర్రు, గుదేవారిపాలెం లో జగనన్న కాలనీ కోసం సుమారు 80 ఎకరాల భూమిని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారు. ఈ వ్యవహారంలో రూ.10 కోట్ల వరకు చేతులు మారాయి. అప్పట్లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కలెక్టర్, పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో తప్పనిసరి పరిస్థితిల్లో రైతులకు డబ్బులు చెల్లించి పాప పరిహారం చేసుకొన్నారు.

### ఇసుక, మైనింగ్ కోట్ల రూపాయల దోపిడీ

చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇసుక, మైనింగ్ దోపిడి తీవ్రస్థాయికి చేరింది. గతంలో తమ సామాన్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు పొట్ట నింపుకునేందుకు చాటుమాటుగా ఈ ఇసుక రవాణా చేసేవారు. కానీ రజిని ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన తర్వాత ఈ దందాకు లైసెన్సులు ఇచ్చారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన నేతలు ఉన్నా.. ఇతర పార్టీలకు చెందిన సానుభూతి పరులు ఉన్నా ఎవరైనా నగదు చెల్లించే విధంగా మార్పులు జరిగాయి. అక్రమంగా రవాణా సజావుగా కొనసాగేందుకు కొంతమంది ప్రవేటు వ్యక్తులను కూడా నియమించారు. దీంతో వాగుల్లో ఇసుక, కొండల్లో రెడ్ గ్రావెల్, చివరకు పనికిరాని డస్టు కూడా డబ్బులు వసూలు చేయటం ప్రారంభించారు. మరోవైపు ప్రభుత్వం సరఫరా చేసే ఇసుకలో కూడా రజిని వద్ద పనిచేసి పీఏ, బంధువులను ఉంచి ఇందులోనూ దోపిడికి పాల్పడ్డారు. జగనన్న కాలనీలకు ఉచితంగా పంపిణీ చేసే ఇసుకను సైతం అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. మట్టికి ట్రిప్పర్కు 1,000 రూపాయల చొప్పున వసూలు చేశారు.

### మంత్రి పదవి కోసం పేద దళిత రైతుల భూములు పెద్దలకు అప్పగింత..

చిలకలూరిపేట మండలంలోని యడవల్లిలో దళితులకు దశాబ్దాలు కిందట సాగుచేసుకొనేందుకు అప్పటి ప్రభుత్వం భూములు ఉచితంగా అందజేసింది. ఈ భూముల్లో విలువైన గ్రానైట్ నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించిన రజిని మంత్రి పదవి పొందేందుకు వాటిని సీఎం జగన్ బంధువులకు కట్టబెట్టేందుకు పావులు కదిపారు. దళిత రైతులు వ్యతిరేకిస్తూన్నా లెక్కచేయకుండా నామ మాత్రం ధర చెల్లించి సుమారు 2,700 కోట్ల విలువైన భూములను గ్రానైట్ వ్యాపారులకు ధారదత్తం చేశారు. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు అవినీతి చోటు చేసుకుందని ప్రతిపక్షాలు ఆందోళనలు చేసినా, ఆరోపించినా పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో చిలకలూరిపేట వచ్చి దళితులకు సంబంధించి 416 ఎకరాల భూములకు పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని మురికిపూడి లోనూ గ్రానైట్ నిక్షేపాలు ఉన్నాయన్న పేరుతో పేద దళిత రైతుల స్వాధీనంలో ఉన్న 140 ఎకరాల అసైన్డ్ భూములను బడా వ్యాపారులకు కట్టబెట్టారు.

నియోజకవర్గంలో కొత్తగా వెంచర్ వేయాలన్నా... అపార్టమెంట్ కట్టాలన్నా అనధికారంగా రజనీ తాలుకు వ్యక్తులకు కప్పం కట్టాల్సిందే. సాక్షాత్తూ సంబంధిత అధికారి ఎనిమిదిన్నర(8.5) కోట్ల రూపాయల నగదు వసూళ్లు చేశానని ఒప్పుకుంది. ఈ అధికారిని చీరాల మున్సిపాలిటీకి బదిలీ చేస్తే ఒక్క రోజు కూడా అక్కడ పనిచేయకుండా మంత్రి అండదండలతో చిలకలూరిపేటలోనే పాగా వేశారు. గతంలో నరసరావుపేట రోడ్డులో పార్టీ సీనియర్ నాయకుడి కుమారుడు తన భాగస్వామితో విల్లా నిర్మాణానికి పూనుకుంటే దాన్ని తనకు కప్పం కట్టలేదన్న సాకుతో ఆపించి వేశారు. పై అధికారులు, మంత్రుల జోక్యంతో అది నిర్మాణం పూర్తి చేసుకుంది. షాపింగ్ మాల్స్ పెట్టాలంటే 20లక్షల రూపాయలు, అపార్ట్ మెంట్ కట్టాలంటే ఫ్లాట్కు 20వేల రూపాయలు వసూలు చేశారు. వైయస్సార్సీపీ వారికికి మాత్రం ఫ్లాట్కు 10వేల రూపాయలు రాయితీ ఇవ్వడం కొస మెరుపు. రియలర్టర్లు అనధికార వెంచర్లు వేస్తే ఎకరాకు 10లక్షల రూపాయల వరకు వసూలు చేశారు.

### మద్యం ద్వారా కోట్ల రూపాయల సంపాదన

చిలకలూరిపేట పట్టణంలో బార్ అండ్ రెస్టారెంట్ల ఏర్పాటుకు గతంలో ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. గతంలో ఈ వ్యాపారాలు నిర్వహించిన వారితో పాటు కొంతమంది ఔత్సహాకులు ఆసక్తి చూపినా బెదిరించి టెండర్లో పాల్గొనకుండా నిలుపుదల చేయించారు. నరసరావుపేట రోడ్డులో హెూటల్ నిర్వహించే వ్యక్తి బార్ షాపు టెండర్లలో పాల్గొనటానికి ఆసక్తి చూపాడు. ఈ విషయం తెలిసిన మంత్రి బంధువులు ఎన్నడూ చిలకలూరిపేట మెహం చూడని ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. టెండర్ పాల్గోనని హామీ ఇచ్చి బతుకు జీవుడా అని అతను బయటపడ్డాడు. అనంతరం పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లు అన్ని మంత్రి విడదల రజిని సమీప బంధువు దక్కించుకున్నాడు. అనంతరం వాటిని బయటకు అధిక రేట్లకు అనధికారికంగా విక్రయించాడు.

### లోకల్ వ్యవహారాలు ఒకరివి.. బయట వ్యవహారాల్లో మరొకరు..

వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీ నుంచి బదిలీలు ఇతర వ్యవహారాలన్నీ కూడా నాన్ లోకల్ ప్రాతిపదికన మంత్రి రజిని వ్యక్తిగత కార్యదర్శులు చూసుకుంటారు. వాటి ద్వారా కూడా కోట్ల రూపాయలు వసూలు చేశారని మీడియాలో కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక నియోజకవర్గ పరిధిలో బదిలీలు, ఇతర భూవివాదాలు మంత్రి మరిదికి అప్పగించారు. దీంతో అవసరమైతే తప్ప ఒకరి వ్యవహారాల్లో మరోకరు జోక్యం చేసుకోరు. అక్రమార్చన ఎవరిది వారికే.. ఎన్నికలకు ముందు భూముల తాకట్టు.. గెలిచిన తర్వాత కోట్లాది రూపాయల భూముల కొనుగోలు గతంలో ఎన్నికలకు ముందు ఉన్న స్థలాలు, ఆస్తులను తాకట్టు పెట్టుకున్నవారు.. ఐదేళ్ల పదవీకాలంలో కోట్లాది రూపాయల విలువైన భూములను కొనుగోలు చేశారు.

చిలకలూరిపేట నియోజకవర్గంలో 2019 ఎన్నికలకు ముందు నెలరోజులపాటు ఓటర్లను, ప్రజలను, పార్టీ నాయకులు, కార్యకర్తలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత 5 సంవత్సరాల బంగారు భవిష్యత్తును నాశనంన చేసిన చరిత్ర విడదల రజినిది. నెలరోజులు మాత్రం తియ్యటి మాటలు చెబుతారు.. డబ్బు ఎరవేసి ఆకర్షిస్తారు. గెలిచిన తర్వాత పువ్వుల్లో పెట్టి చూసుకుంటామని మాయ చేస్తారు.

ఎక్కడైనా కుటుంబంలో ఒక వ్యక్తి తేడాగా ఉంటాడు. విడదల రజిని కుటుంబం విషయానికి వస్తే కుటుంబం మొత్తం తేడానే. చెన్నై-కలకత్తా జాతీయ రహదారి నుంచి చిలకలూరిపేట మండలలోని పసుమర్రు గ్రామానికి వెళ్లే మార్గం 70 సంవత్సరాల నుంచి ఉన్న రహదారిని విడదల రజిని కుటుంబ సభ్యులు కబ్జా చేసి గోడ కట్టారు. గోడ కట్టడమే కాదు.. కోటి రూపాయలు ఇస్తేనే గోడ తీసివేస్తామని చెప్పడం వారి భూ కుంబకోణం, భూ ఆక్రమణలకు నిదర్శనంగా నిలుస్తుంది. విడదల రజిని ఒక్కరే కాదు.. ఆ కుటుంబం మొత్తం తేడానే. అందితే జుత్తు.. అందకపోతే కాళ్లు పట్టుకుని లాగేసే నైజం వారిది.

### చిలకలూరిపేట నుంచి పారిపోయిన హీరో గుంటూరులో పాగా ఎందుకో

జగన్ పిలుచుకునే లేడీ హీరో చిలకలూరిపేట నుంచి పారిపోయి గుంటూరు రావడం ఏంటి. చిలకలూరిపేటలో పోటీ చేయాలి కదా.. చిలకలూరిపేటలో పోటీ చేస్తేనే నిజమైన హీరో.. జగన్ మీ ఛరిష్మాతో రజినిని చిలకలూరిపేటలో పోటీ చేయించి గెలిపించాలి. అప్పుడు మీరు సూపర్ హీరో అవుతారు.. రజిని హీరో అవుతారు. రజిని నిజాయతీ పరురాలు, ప్రజలకు మంచి చేసి ఉంటే చిలకలూరిపేటలోనే పోటీ చేయొచ్చు కదా.. ప్రజలు ఆదరిస్తారు కదా..? ఎందుకంటే చిలకలూరిపేట ప్రజలను మోసం చేశాం.. ఇప్పుడు గుంటూరు ప్రజలను మోసం చేద్దాం.. మనల్ని అడిగేవారెవరు.. ఆపేవారెవరు అన్న ధీమాతో రంగంలోకి కొంగు బిగించి మరీ దూకేశారు. ఎన్నికలకు ముందు ఫోన్ ఎత్తుతారు.. ఎన్నికల తర్వాత పీఏలకు పెత్తనం ఇస్తారు

ఎన్నికలకు ముందు విడదల రజిని, ఆమె కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలకు ఇచ్చిన ఫోన్ నంబరు ఎన్నికల తర్వాత ఉండదు. చిలకలూరిపేటలో ఇదే జరిగింది. గత ఎన్నికలలో గెలిచిన తర్వాత చిలకలూరిపేట నుంచి గుంటూరు వచ్చిన ఆమె నాయకులు, కార్యకర్తలకు ఏదైనా అవసరం ఉంటే పీఏలకు ఫోన్ చేయాలని తనకు ఫోన్ చేయొద్దని చెప్పారు. పీఏలు ఫోన్లు ఎత్తరు.. ఏ పని చేయాలన్నా వారికి డబ్బులు లంచం ఇవ్వాల్సిన పరిస్థితులు చిలకలూరిపేట ప్రజలు చూశారు. కనీసం తిరుమల దర్శనం లెటర్లు కూడా వేల రూపాయలకు అమ్ముకున్నారంటే వీరి అవినీతి ఏ స్థాయిదో అర్థమవుతుంది.

### ముంచేసిన అక్రమాలు

అక్రమంగా సంపాదించిన కోట్ల రూపాయల డబ్బు ఉండి... బీసీ, కాపు కుల ముద్ర ఉండి కూడా చిలకలూరిపేటలో రజిని పోటీ చేసే పరిస్థితి ఈరోజు ఎందుకు లేదో మీరే అర్థం చేసుకోవాలి. ఎమ్మెల్యేగా, మంత్రిగా చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ ఒక్క బీసీకైనా ఆమె మేలు చేసిందో చెప్పగలరా.. ఒక్క కాపుకైనా న్యాయం జరిగిందని చెప్పగలరా..? ఈ విషయం చిలకలూరిపేటలో ఏ ఒక్క బీసీని అడిగినా, ఏ ఒక్క కాపును అడిగినా చెబుతారు.




# ఏపీ అభివృద్ధే దిక్సూచి

- ఫిర్యాదుల వ్యవస్థ మెరుగుపడాలని ఆదేశించారు
- నెలాఖరుకు ఈ ఆఫీసుతో అన్ని శాఖల అనుసంధానం
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా బడ్జెట్ రూపకల్పన
- సమస్యలు వినేందుకు వాట్సాప్‌లో వాయిస్ ఎనేబుల్ సేవలు
- ప్రత్యేక పోర్టల్ ద్వారా రూ.50 కోట్ల పైన ప్రాజెక్టుల ట్రాక్
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో సీఎం ఆదేశాలు
- సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను భాగస్వా మ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్దేశించే విధంగా రాష్ట్రాభివృద్ధికి ఒక దిక్సూచిగా ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని సమా చార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం సచివాలయం ప్రచార విభాగంలో ఆయన మీడియాతో సీఎం సమావేశ వివరాలు వెల్లడించారు. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా మంత్రులను, కార్య దర్శులను కార్యోన్ముకులు చేసే విధంగా సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరి గిందని వివరించారు. ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని, ఫైనాన్స్‌కు సంబంధిం చినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేసినట్లు తెలిపా రు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాన్స్‌కు సంబంధించిన ఫైళ్లను సీఎస్ తో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని, ఈ నెలాఖరుకు అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రజల సమస్యలను ఓపిగ్గా వినాలని, దురుసుగా ప్రవర్తించవద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర విజన్‌ను అనుసరించి 15 శాతం వృద్ధి రేటు, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డీపీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తల సరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమ గ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారన్నారు. కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషి చేయాలని సూచించా రు. తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో రూ.87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలి..జీఎస్‌డీపీ లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలని తెలిపినట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో విజన్ మాని టరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గస్థాయిలో ప్రణాళి కలు రూపొందించాలని, జీఎస్‌డీపీ వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు.

### ఫిర్యాదుల వ్యవస్థ మెరుగుపడాలి

ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరును ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఇంకా రెవెన్యూ, హోం, పంచాయతీరాజ్, సివిల్ సప్లయిస్ విభాగాల్లో పెండింగ్ సమస్యలను సాధ్య మైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. పెన్షన్ పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు, దేవాలయ సేవలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించి సంతృప్తి స్థాయి కి దిగువ ఉన్న శాఖలు వాటి పనితీరును మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిట రింగ్ గ్రూప్) విధానాన్ని రాష్ట్రంలోని అన్ని శాఖలు ఈ నెలఖారులోగా అవలంబించాలని సూచించారు. దాదాపు రూ.50 కోట్ల పైబడిన ప్రాజెక్టును క్షణ్ణంగా ట్రాక్ చేస్తూ వాటి సమస్యలను త్వరితగతిన పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించా రు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కింద ప్రస్తుతానికి దేవాదాయ, రెవెన్యూ, ఇంధన, ఆర్టీసీ, అన్న క్యాంటీన్, పీజీఆర్‌సీ, సీడీఎంఏ తదితర ఏడు శాఖలకు సంబంధించి 158 సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని వివరించారు. మిగిలిన శాఖలకు సంబం ధించి మరో 500పైగా సేవలను అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు కూడా ఈ వాట్సాప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వాయిస్ ఎనేబుల్డ్ సేవలను అభివృద్ధి చేయాలని సూచించారని తెలిపారు.

# మద్యం ఆదాయానికి గండి పడదు

- 14 శాతం మార్జిన్ పెంపుతో ప్రభావం ఉండదు
- బాటిల్‌పై రూ.10 పెంపుతో ఏటా రూ.100 కోట్లు
- గీత కులాల షాపులు పారదర్శకంగా కేటాయిస్తున్నాం
- 90 వేల దరఖాస్తులు రావడమే అందుకు నిదర్శనం
- నవోదయం 2.0తో సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి (చైతన్యరథం): మద్యం దుకాణాలకు 14 శాతం మార్జిన్ పెంపుతో ప్రభుత్వ ఆదాయానికి ఏ మాత్రం గండి పడే అవకాశం లేదని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బాటిల్‌పై రూ.10 పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. మంగళవారం సచివాల యం ప్రచార విభాగంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మద్యం షాపుల కేటాయింపు నుంచి బ్రాండ్ల పునరుద్ధరణ వరకు ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరించిందన్నారు. మద్యం పాలసీకి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను అన్నింటినీ సరిదిద్దుతూ తమ ప్రభుత్వం నూతన మద్యం పాలసీని రూపొందించి అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగు తుందన్నారు. మద్యం షాపులకు ఏకంగా 90 వేల దరఖాస్తులు వచ్చాయని, తద్వారా ప్రభుత్వానికి రూ.1800 కోట్ల మేర ఆదాయం వచ్చిందన్నారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ల సమక్షంలో నిర్వహించి పారదర్శకంగా షాపులు కేటాయించడం జరుగు తుందన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న ఆరు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ షాపుల కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా జరుగుతోందన్నా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత కార్మికులకు 340 షాపులు కేటా యించడం జరిగింద ని, ఈ విషయంలో కోర్టుకు వెళ్లినవారు భంగపడ్డారన్నారు.

### 12 రకాల పరీక్షల తర్వాతే షాపులకు తరలింపు

రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని, 12 రకాల పరీక్షలు నిర్వహించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నామన్నారు. ఎక్కడా ఎవరి ప్రమేయం లేకుండా డిపోల నుంచి వచ్చే ఇండెంట్ ఆధారంగా మాత్రమే మద్యం కేటాయింపులు చేస్తున్నట్లు చెప్పారు. బెల్టు షాపుల విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా ఉందని, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంలో ప్రతి బాటిల్‌ని మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తూ పట్టుబడితే మద్యం ఇచ్చిన షాపునకు తొలిసారి రూ.5 లక్షల జరిమానా విధిస్తామని, మరోసారి పట్టుబడితే ఏకంగా లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించా రు. సారా రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాల నే లక్ష్యంతో త్వరలోనే నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ విషయంలో అవసరమైన మేరకు పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తామని చెప్పారు.

# రాష్ట్రానికి రూ.2,458 కోట్ల పెట్టుబడులు

- ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఎంవోయూలు
- ఏరో ఇండియా 2025 సదస్సులో అవగాహన
- చంద్రబాబు దూరదృష్టితో మరో ముందడుగు
- పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్



బెంగళూరు (చైతన్యరథం): ఏరో ఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీఈడీబీ) అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకుందని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముందడుగు వేసినట్లేనని చెప్పారు. ఈ ఒప్పందాలు సమష్టిగా రూ. 2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయ న్నారు. అంతేకాకుండా 8 వేలకు పైగా ప్రత్య క్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మ క భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ, మానవ రహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటె డ్, రక్షణ తయారీలో కీలకమైన హెచ్ఎఫ్‌సీఎల్, స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యే కత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బెంగుళూరులో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసె సింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారి కంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యదర్శి ఎన్.యువ రాజ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్, ఐటీఈఅండ్‌సీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, గో యాప్, భాగస్వామ్య సంస్థల నుంచి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పెట్టుబడులు భారతదేశంలో ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుందని తెలిపారు. పెట్టుబడిదారుల-స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక స్థానంతో రాష్ట్రం ప్రపంచ, దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉం దని తెలిపారు. ఇవి సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయని ఆకాంక్షించారు. ఇవి నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయని, బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరిచి ఏరోస్పేస్, రక్షణ వృద్ధిలో ఏపీని కీలకంగా ఉంచేలా ఈ సందర్భం గా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో రాష్ట్రం భారీ రక్షణ పెట్టుబడులు పొందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో కూడిన నాయక త్వంలో రాష్ట్రం రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయని వివరించారు.

# మృతుల కుటుంబానికి అండగా ఉంటాం

- సంఘటనపై మంత్రి గొట్టిపాటి దిగ్భ్రాంతి
- కరెంటు తీగలతో అప్రమత్తంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి
- ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్తీగల సమాచారం ఇవ్వండి
- విద్యుత్ స్థంభాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి, (చైతన్యరథం): విద్యుదాఘాతంతో కడప జిల్లా బీ కొండూరు మండలం గుంతపల్లి గ్రామంలో మరణించిన తల్లీ కుమారులు గురమ్మ, జయసుబ్బారెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పొలానికి నీళ్లు పెడుతుండగా ప్రమాదకర విద్యుత్ తీగలు తగిలి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృత్యువాత పడటం అత్యంత బాధాకరమన్నారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పొలాల్లోకి వెళ్లేప్పుడు రైతులంతా అప్రమత్తంగా ఉండా లని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రమాద కరంగా అతి తక్కువ ఎత్తులో, నేలకు వేలాడుతున్న కరెంట్ తీగలకు సంబంధించిన సమాచారాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ తీగలకు, స్తంభాలకు వెంటనే మర మత్తులు చేసి వాటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుదాఘాతం ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసు కోవాలన్నారు. రానున్న వేసవిలో రైతులు మరింత ఎక్కువగా వ్యవ సాయ మోటార్లను వినియోగిస్తారని ఇటువంటి సమయంలో ఎటువంటి దుర్ఘటనలూ జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

చైతన్యరథం

# వేగంగా ఫైళ్ల క్లియరెన్స్

- ఆర్థికేతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమంపై ఆర్టీజీఎస్ సీఈఓ కె దినేష్‌కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సు వేగం పెరగాలన్నారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్‌కాకుండా ఆగిపోతున్నాయో కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్షించుకుని, ఆలస్యానికి కారణాలు అన్వేషించి పరిష్కరించాలని సూచించారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్లు ఎట్టి పరిస్థితిలో పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థికపరమైన ఫైళ్లయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్నిశాఖల్లో కొంతమంది అధికారులు తమవద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకూ ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈఓ తెలిపారు. మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్యమవుతున్నాయని అన్నారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు



- మంత్రులు, అధికారులంతా దృష్టి పెట్టాలి
- అపరిష్కృత అర్జీలు లేకుండా చూసుకోండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- మూడు జిల్లాల నుంచే అత్యధిక ఫిర్యాదులు

అమరావతి (చైతన్య రథం): ప్రజలనుంచి అందిన అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం అలసత్వం ప్రదర్శించరాదని సీఎం చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)పై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై ఆయన మాట్లాడుతూ అర్జీలను అపరిష్కృతంగా ఉంచకుండా పరిష్కరించాలన్నారు. దీనిపైన మంత్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రధానంగా రెవెన్యూ విభాగం నుంచి ఎక్కువగా అర్జీలు వచ్చాయని, వాటి పరిష్కార మార్గాలు కనుగొనాలన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో ఆర్థికపరమైనవి, ఆర్థికేతరమైనవి ఎన్ని ఉన్నాయి, వ్యక్తిగత సమస్యలు ఏమున్నాయి అనేది తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. కొంతమంది అధికారులు తమవద్దకొచ్చిన అర్జీని కిందిస్థాయి అధికారికో, పైస్థాయి అధికారికో బదిలీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారని.. ఇలాంటి ధోరణిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు అర్జీలిచ్చిన తర్వాత వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమస్యను పరిష్కరించదగ్గదైతే పరిష్కరించాలని, లేదా అది పరిష్కారం కాదనే విషయాన్ని అర్జీ సమర్పించిన వారిని పిలిచి వివరంగా చెప్పి అవగాహన కల్పించాలన్నారు. ఫిర్యాదులు పరిష్కారం చేయడంలో అవసరమైతే ఆయా శాఖల్లో సంస్కరణలు తీసుకురావాలన్నారు.

## శ్రీకాకుళం, పార్వతీపురం, చిత్తూరు జిల్లాలనుంచే ఎక్కువ

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాలనుంచే అత్యధికంగా అర్జీలు ఉన్నాయి. పల్నాడు, కృష్ణా జిల్లాల నుంచి అతి తక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పీజీఆర్ఎస్ గ్రీవెన్స్‌పైన ప్రజెంటేషన్ ఇచ్చారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల్లో టాప్ ఫైవ్‌లో ఉన్నవన్నీ కూడా రెవెన్యూ సంబంధిత అర్జీలే ఎక్కువ ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 7,42,301 అర్జీలు వస్తే అందులో 60.7 శాతం పరిష్కారమయ్యాయని, 38.6 శాతం పరిష్కారక్రమంలో ఉన్నాయని, 0.87 శాతం ఫిర్యాదులు సమీక్షించాల్సి ఉందని చెప్పారు. రెవెన్యూలో మ్యుటేషన్లపైనే ఎక్కువగా 94,324 ఫిర్యాదులు వచ్చాయి. తర్వాత సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి 88,758, రెవెన్యూ రికార్డుల కరెక్షన్‌ల కోసం 71,059, పట్టాదారు పాసుపుస్తకాల కోసం 29,948 అర్జీలు వచ్చాయని సీఎస్ విజయానంద్ ప్రజెంటేషన్‌లో వివరించారు.

## అటవీ మార్గంగుండా శ్రీశైల క్షేత్రానికి వచ్చే

# భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దు


- అటవీ శాఖ స్పెషల్ సీఎస్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్య రథం): అటవీమార్గం గుండా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని సీఎం చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులకు అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా అటవీ శాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆ శాఖ స్పెషల్ సీఎస్ జి అనంతరాము ప్రజెంటేషన్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీమార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా. ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీల్లేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు.

కాలుష్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు తగిన స్థాయిలో గ్రీనరీని పెంచాలని అటవీ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని పలు నగరాలను, పట్టణాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా దేశంలోని పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్లను పరిగణలోకి తీసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కాంటూర్ ట్రెంచెలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులను వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఏనుగుల బెడదను నివారించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి ఏనుగులను తీసుకొచ్చేందుకు ప్రత్యేకత చొరవ చూపుతున్నారన్నారు. ఆ ప్రక్రియను వేగవంతం చేసే అంశంపై అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.

# సమయపాలనపై సీఎం సీరియస్



అమరావతి (చైతన్య రథం): మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో సమయపాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రులు,కార్యదర్శుల సదస్సుకు సీఎం.. ఐదు నిమిషాలు ముందుగానే చేరుకున్నారు. ముఖ్యమంత్రి వచ్చినా కార్యదర్శులు, మంత్రులు నిర్ణీత సమయానికి సమావేశానికి హాజరుకాలేదు. వారి కోసం సీఎం 10 నిమిషాలపాటు ఐదో బ్లాక్‌లో వేచి ఉన్నారు. ప్రజా వ్యవహారాల్లో సమయ పాలన పాటించకపోవటంపై అందరికీ సీఎం క్లాస్ తీసుకున్నారు. ఇకనుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని స్పష్టం చేశారు.స్మార్ట్‌వర్క్ చేస్తూనే సమయపాలన కూడా పాటించాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం



- ట్రేసబిలిటీ మరియు సర్టిఫికేషన్‌ను పటిష్టంగా అమలుచేయండి
- వ్యవసాయ శాఖ ఎక్స్అఫిషియో స్పెషల్ సిఎస్‌కు సీఎం ఆదేశం

అమరావతి(చైతన్య రథం): రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, వాటి ట్రేసబిలిటీ మరియు సర్టిఫికేషన్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికలను ఆ శాఖ ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నకిలీ విత్తనాల సమస్య జఠిలంగా మారిందని, వాటి నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టాల్సిన అవసరం ఎంతోఉందని వ్యవసాయ మరియు పౌర సరఫరాల మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన తీవ్రంగా స్పందించారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలను విక్రయించే వారిని గుర్తించి వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు, పెద్ద మొత్తంలో జరిమానాలు విధించాలని ఆదేశించారు.

ఈ ఏడాది వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఇప్పటికే నిర్ధేశించుకున్న 20 శాతం వృద్ధి రేటును సాధించే విధంగా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు గరిష్టస్థాయిలో ఆదాయం వచ్చే ఉద్యాన పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని, దేశ విదేశాల్లో ఇప్పటికే సాగు చేస్తున్న శ్రేష్టమైన పంటలను గుర్తించి, వాటిని సాగుచేసే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ విధానాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ప్రాధాన్యత రకాలైన ధాన్యాన్నే పడించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.

ప్రకృతి సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ.. ఆయా ఉత్పత్తులను డోర్ డెలివరీ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. బిందు సేద్యాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, గొర్రెల పెంపకందారుల జీవనోపాధిని మెరుగుపర్చే విధంగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించడానికి సిద్ధంగా ఉందని, అందుకు అనుగుణంగా కార్యాచర్య ప్రణాళికలను రూపొందించి అమలుపర్చాలని ఆదేశించారు. గొర్రెల పెంపకాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏప్రిల్‌లో మత్స్యకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు, అదేవిధంగా రైతులకు రైతు భరోసా అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.


# అన్ని సేవలూ వాట్సాప్‌లోనే..
# ఆ దిశగా చర్యలు తీసుకోండి

- రాబోయే రోజుల్లో పనుల కోసం ప్రజలు కార్యాలయాలకు రావాల్సిన అవసరముండదు
- అన్ని సేవలూ వాట్సాప్‌లోనే కల్పిస్తాం
- యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడండి
- ప్రభుత్వ శాఖలు తమ సర్వర్ కెపాసిటీ పెంచుకోవాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన
- వారం రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు

అమరావతి (చైతన్య రథం): రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా,ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలాచూడాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజెంటేషన్ పై సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు.వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని,అలాగే రాబోయే మూడు లేదా ఆరునెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నద్ధం కావాలన్నారు.దీన్ని ఏస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం నుంచి ఏదైనా ఒక బిల్లు రాలేదంటే ప్రజలు దాన్ని స్కాన్ చేసి లేదా దాని వివరాలను వాట్సాప్‌లో పొందుపరిస్తే దాన్ని పరిశీలించి మనం క్లియర్ చేసేంత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు తమకు ప్రభుత్వంనుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్ధతికి స్వస్తి పలికి, అసలు వాళ్లు ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు.

### వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ

వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చంద్రబాబు అన్నారు. ఇవేకాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే



టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

### వాట్సాప్‌కు అనూహ్య స్పందన

వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజలనుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4నుంచి కేవలం వారంలోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సీఈఓ కె దినేష్ కుమార్ కోరారు.

## గ్రామీణ ప్రాంతాల్లో
# రోడ్లు బాగుపడాలి



- నరేగా నిధుల వినియోగం పెంచండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రజెంటేషన్‌పై స్పందిస్తూ.. నరేగా నిధులు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. వచ్చే రెండు నెలల్లో పనులు పూర్తిచేస్తే.. వచ్చే ఏడాది లక్ష్యాలను మరింత పెంచుదామని సూచించారు. డ్వాక్రా సంఘాలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నిస్తేజంగా మారాయన్నారు.

మూడు దశాబ్దాల చరిత్ర మన డ్వాక్రా సంఘాలకుందని వివరించారు. ఒకప్పుడు మన డ్వాక్రా సంఘాల మహిళలు హిందీ భాష రాకపోయినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి డ్వాక్రా ఫిలాసఫీ బోధించి వచ్చిన సందర్భాలున్నాయని, ఇప్పుడు ఆ స్ఫూర్తి సంఘాల్లో లోపించిందన్నారు. డ్వాక్రా సంఘాలు తీసుకుంటున్న రుణాలు ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. వివిధ పథకాల కింద డ్వాక్రా సంఘాలకు రూ.50 వేల కోట్ల లింకేజీ పెడుతున్నామని, అలాంటప్పుడు సంఘాల పనితీరు మెరుగుపరిచేలా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆయా డ్వాక్రా సంఘాల్లో ఏయే నైపుణ్యాలున్నాయి, వారు చేసే వ్యాపారం ఎలా ఉంది తదితర అంశాలన్నీ బేరీజు వేసి వారిలో మళ్లీ చైతన్యం తీసుకొచ్చి సత్ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు అభివృద్ధి సాధించకపోతే ఎప్పటికీ పేదరికం రూపుమాపలేమని, ఈవిషయాన్ని అధికారులు గుర్తించి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు.

## పోలవరం నుంచి బనకచర్ల
# అనుసంధానం తొలి ప్రాధాన్యత: సీఎం





అమరావతి (చైతన్య రథం): పోలవరం నుంచి బనకచర్ల అనుసంధానం ప్రభుత్వం యొక్క తొలి ప్రాధాన్యతగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. పోలవరం నుంచి బనకచర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నాలుగు నెలల్లో ప్రాజెక్టు ప్రారంభించాలని, కేంద్ర ప్రభుత్వం నుండి వెంటనే ఆమోదం తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. హంద్రీనీవ, వెలుగొండతోపాటు అన్ని ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెక్ చేసుకోవాలని, వచ్చే ఏడాదికి రిజర్వాయర్లన్నీ నింపాలని.. దానికి ఇప్పటినుంచి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వచ్చే ఏడాది నాటికి మొత్తం రిజర్వాయర్లు వందశాతం నీళ్లు నింపాలని సూచించారు.

### టూరిజం..

టూరిజంలో తీసుకొచ్చిన కొత్త పాలసీ అమలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. ఏటికొప్పాక బొమ్మల కాన్సెప్ట్‌తో తయారు చేసిన శకటానికి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయస్థాయిలో మూడవస్థానం వచ్చిందని.. అలాంటి వాటికి మరింత ప్రచారం కల్పించాలన్నారు. పాలసీ ఇచ్చాం. కానీ దానికి అనుగుణంగా పెట్టుబడులు రావాలి. మనం సైట్లు ఇవ్వడానికి అనుకూలం అంత మూమెంట్ లేదు. చాలామంది రూమ్స్ కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి చాలా అవకాశాలున్నాయి. క్రియేటివ్, ప్లానింగ్ ప్రకారం అధికారులు వెళ్లాలి. అన్ని గ్రూపులు ఏపీకి రావాలని సిద్ధంగా ఉన్నాయి. రీసోర్సెస్ బిల్ట్ చేసుకోవాలి. పర్యాటకమంటే మనీ కాదు, క్రియేటివిటీ అన్నారు. సెంట్రలైజ్డ్ ప్రాజెక్టులకు కేంద్రం మందుకు వస్తున్నాయి. హోటళ్లను పీపీపీ పద్ధతిలో నడపించాలి. టూరిజానికి పరిశ్రమల హోదా ఇవ్వడంతో చాలామంది ముందుకొస్తున్నారని ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు వివరించారు.

## వచ్చే జూన్‌కి 5 లక్షల ఇళ్లు
### గృహ నిర్మాణంపై సమీక్షలో సీఎం వెల్లడి

అమరావతి (చైతన్య రథం): లక్ష ఇళ్లను ఒకేసారి ప్రారంభిద్దామని అంటూ.. అర్బన్, రూరల్ హౌసింగ్ శాఖలు కలిసి ఐదేళ్లల్లో మొత్తం 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో గృహ నిర్మాణ శాఖను సమీక్షిస్తూ.. ఇళ్లు లేనివారికి అర్బన్‌లో రెండు సెంట్లు, గ్రామీణంలో 3 సెంట్లు కచ్చితంగా ఇవ్వాలని సీఎం అన్నారు. స్వంత స్థలం ఇవ్వడంతోపాటు ఇళ్లు కట్టుకోవడానికి



డబ్బులు కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పనికిరాకుండా కట్టిన ఇళ్ల డేటా మొత్తం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత ఇళ్లను జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. వైసీపీ వాళ్లు ఇచ్చిన ఇళ్లు నిర్మాణం జరిగివుంటే వాటినే లబ్దిదారులకు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లుండాలని, లేనివారికి ఐదేళ్లల్లో ఇళ్లు కట్టిస్తామని సీఎం అన్నారు. ఇళ్లతోపాటు కరెంటు, నీళ్లు, గ్యాస్, సోలార్‌తోపాటు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. 2014-19 ఇళ్లు ఇవ్వామని.. వాటికి నిధులు ఇవ్వడంలేదని, కొంతమంది మధ్యలో నిలిపివేశారని.. వారికి ఏవిధంగా హెల్ప్‌చేయాలో ఆలోచించాలని మంత్రి పార్థసారథి కోరారు.

చైతన్యరథం

# ఆర్థిక వృద్ధితో స్వర్ణాంధ్రకు బాటలు

- 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ప్రణాళిక
- నైపుణ్యాభివృద్ధికి ఐగోట్ కర్మయోగి సాధనం
- పారిశ్రామికాభివృద్ధితో ఉద్యోగావకాశాలు
- ఇబ్బందులున్నా ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు
- మంత్రులు, కార్యదర్శుల సమీక్షలో చంద్రబాబు




అమరావతి(చైతన్యరథం): వికసిత్ భారత్‌కు అనుగుణంగా స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్రణాళిక రూపొందించాం.. దీనిలో భాగంగా రాష్ట్రం సంవత్సరానికి 15 శాతం కంటే ఎక్కువ వృద్ధితో తలసరి ఆదాయం పెరుగుదలతో 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో జీఎస్‌డీపీ పై సమీక్షలో సీఎం మాట్లాడారు. విభజన అనంతరం 2014-15 నుంచి 2018-19 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు తలసరి ఆదాయంలో సమానంగా పోటీ పడ్డాయని వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ 13.21 శాతం వృద్ధిని నమోదు చేయగా, తెలంగాణ 13.37 శాతం వృద్ధిని సాధించిందని తెలిపారు. కేవలం స్వల్ప తేడా మాత్రమే ఉండేదన్నారు. జాతీయ సగటు 9.75 శాతంతో పోలిస్తే రెండు రాష్ట్రాలు మెరుగైన స్థానంలో ఉన్నాయని చెబుతూ 2019 -20 నుంచి 2023-24 మధ్య రెండు రాష్ట్రాల మధ్య భారీ తేడా వచ్చిందని తెలిపారు. జాతీయ సగటు 8.16 శాతానికి తగ్గినా తెలంగాణ కొంతవరకు నిలబడిందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం గణనీయంగా వెనుకబడినట్లు చెప్పారు. తెలంగాణ తలసరి ఆదాయం 13.21 శాతం నుంచి 11.45శాతానికి తగ్గి రూ.3,56,564కి చేరింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ 13.21 శాతం నుంచి 9.18 శాతానికి తగ్గి రూ.2,37,951కి పడి పోయిందన్నారు. ఈ రెండు రాష్ట్రాల తలసరి ఆదాయంలో రూ.1,18,613 వ్య త్యాసం ఏర్పడింది. 2014-15లో 13.07 శాతంగా ఉన్న ఏపీ జీఎస్‌డీపీ వృద్ధి రేటు 2023-24కు 8.60 శాతానికి తగ్గిందని తెలిపారు. అయితే 2024-25 మొదటి ముం దస్తు అంచనా 12.90 శాతంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వికసిత్ భారత్‌కు అనుగుణంగా స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా రాష్ట్రం సంవత్సరానికి 15 శాతం కంటే ఎక్కువ వృద్ధితో రూ.42,000 తలసరి ఆదాయంతో 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. సంవత్సరానికి వృద్ధి రేటు 7.5 శాతం నుంచి 15 శాతానికి రెట్టింపు అయితే జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం 4.4 రెట్లు కంటే ఎక్కువ పెరుగుతాయని అంచనా వేశారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయ కుండా ప్రజలపై భారం వేస్తే వృద్ధిరేటు కుంటుబడుతుందని, ఆర్థిక వ్యవస్థను రెట్టింపు చేయడానికి మానసికంగా సిద్ధపడాలని, దాని ద్వారా ప్రజలకు సంపదను పంచవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. దీనికోసం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తారు. జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ఐదేళ్ల ప్రణాళికలు రూపొందించబడతా యని, జిల్లా అధికారులకు శిక్షణ,మార్గదర్శకత్వం అందించనున్నట్లు చెప్పారు. వేగవంతమైన, సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించే ప్రాజెక్టులను జిల్లాస్థాయిలో గుర్తిస్తారని వివరించారు. మండల, జిల్లా, నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో లక్ష్యాల పర్యవేక్షణకు ప్రత్యే క పోర్టల్ అభివృద్ధి చేస్తారని తెలిపారు. విజన్ అమలును వేగవంతం చేయడానికి సిబ్బందిని డిప్యూటేషన్ పద్ధతిలో నియమించాలని ప్రతిపాదించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ వార్షిక వృద్ధి 15 శాతం లక్ష్యంలో భాగంగా 2025-26కి జీఎస్‌డీపీ వృద్ధి లక్ష్యం 16శాతంగా నిర్ణయించబడింది. వ్యవ సాయం,అనుబంధ రంగాలలో ఉత్పాదకత, వ్యవసాయ వాణిజ్యీకరణ, పారిశ్రామిక విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగంలో ఉత్పాదకత, నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీ, కృత్రిమ మేధ వినియోగం, పరి పాలన, ఆర్థిక సంస్కరణలలో నిరంతర ప్రయత్నాలు, పెట్టుబడుల ప్రవాహం వంటి అంశాలు జీఎస్‌డీపీ అభివృద్ధికి దోహదపడతాయ న్నారు. వ్యవసాయం అనుబంధ రంగాల్లో 2024-25లో రూ. 5,19,485 కోట్లు (15.86% వృద్ధి రేటు) కాగా 2025-26 లక్ష్యం రూ.6,02,728 కోట్లు(16.02% వృద్ధి రేటు), పరిశ్రమల రంగంలో రూ.3,41,331 కోట్లు(6.71%) నుంచి రూ.3,99,358 కోట్లు(17%) లక్ష్యంగా పెట్టుకోగా సేవల రంగంలో రూ.6,11,390కోట్లు (11.70%)నుంచి రూ.7,10,714కోట్లు (16.25%) లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

## స్వర్ణాంధ్ర సాధనలో ఐగోట్ కర్మయోగి సాధనం

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి ఐగోట్ కర్మయోగి పోర్టల్ స్వర్ణ ఆంధ్ర 2047లక్ష్య సాధనలో భాగంగా నైపుణ్యాభివృద్ధికి, మానవ వనరుల అభివృద్ధికి ఇది ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగపడుతుంది. ఇటీవల, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (జదీజ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలోని వివిధ శాఖల నుంచి సుమారు 8.2లక్షల మంది ఉద్యోగులు ఇప్పటికే ఐగోట్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఐగోట్ కర్మయోగి అనేది ప్రభుత్వ ఉద్యోగుల నిరంతర సామర్థ్యాభివృద్ధి కోసం ఉపయోగించబడే డిజిటల్ లెర్నింగ్ వేదిక. నైపుణ్యం-ఆధారిత శిక్షణ ద్వారా పరిపాలనను మెరుగుపరచడమే దీని ముఖ్య లక్ష్యం. కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్యాల అభివృద్ధిని మెరుగుపరచడం లక్ష్యంగా గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు కోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ సభ్యులుగా ఉన్నారు. భవిష్యత్తులో తెలుగు భాషలో డిజిటల్ కోర్సులను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందించారు. అలాగే గ్లోబల్ నాలెడ్జ్ ఇన్‌స్టిట్యూషన్‌లతో సహ కారాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఏఐ-ఆధారిత ప్రొఫైల్ బేస్డ్ లెర్నింగ్ అనుభవాలను మెరుగుపరచడంపై దృష్టి సారించారు. ఆంధ్రప్రదేశ్‌ను నైపు ణ్యం-ఆధారిత పరిపాలనకు జాతీయ నమూనాగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాకుండా విద్యార్థులు, ఎంఎస్ఎంఈలు, పారిశ్రామికవేత్తలు కూడా డిజిటల్ నైపుణ్యాలను విస్తరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. కర్మయోగి ఉద్యమంలో చేరి 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మంచి పరిపాలన, ఆవిష్కరణ కేంద్రంగా మార్చే కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని సూచించారు.

## సిలికాన్ వ్యాలీలా ఆంధ్రా వ్యాలీ తయారు కావాలి

పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై సమీక్షలో మాట్లాడుతూ పారిశ్రామికా భివృద్ధి జరిగితే రాష్ట్రాభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల రంగం 6.57 నుంచి 16 శాతానికి పెంచాల్సిన అవసరం ఉం ది. ఎన్విరాన్‌మెంట్ రంగంలో 18 శాతం, నిర్మాణం రంగంలో 10 శాతం గ్రోత్ రేటు పెంచాలి. గత ప్రభుత్వ హయాంలో ఏపీలో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా పడి పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా మెరుగైన ఫలితాలు పొందేందుకు కృషి చేస్తున్నాం. అందుకే పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు, ఉపాధితో పాటు ఆర్థికంగా రాష్ట్రం ఎదుగుతుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా విశాఖ, రాజ మండ్రి, అనంతపురం, తిరుపతి నగరాలను తీర్చిదిద్దుతున్నాం. ప్రతిఒక్కరిలో నూతనమైన ఆలోచన రావాలి. సిలికాన్ వ్యాలీలా ఆంధ్రా వ్యాలీ తయారు కావాలి. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పూర్తి చేయాలి. మద్యంలో కల్లుగీత కార్మికులకు 10 శాతం ఇచ్చాం. బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. లాజిస్టిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పోర్టులు, ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. రోడ్ల గుంతలకు మరమ్మతులు చేస్తున్నాం. బెస్ట్ లాజిస్టిక్ హబ్‌గా ఏపీ అభివృద్ధి చెందబో తోంది. గత ప్రభుత్వం తీరుతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. కొత్త పాలసీలతో అన్ని రంగాలు అభివృద్ధిలో అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామిక పార్కులు మరిన్ని ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆ శాఖ కార్యదర్శి యువరా జ్ మాట్లాడు తూ ఎంఎస్ఎంఈల ద్వారా పరిశ్రమలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 8 పాలసీల ద్వారా పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. అన్ని సెక్టార్ల ద్వారా 3 లక్షల కోట్ల ఆర్జన దిశగా ప్రయాణిస్తున్నాం. కో- ఆపరేటివ్ హ్యాండ్ ల్యూమ్స్‌కు అధిక ప్రోత్సాహం ఇస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో 175 ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, స్కిల్ డవలప్‌మెంట్ ద్వారా మెరుగైన శిక్షణ ఇప్పిస్తున్నామని వివరించారు. ఏపీఐఐసీ ద్వారా 2,500 కోట్లతో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం కిసాన్ యోజన్ ద్వారా రూ.2 వేల కోట్లు కేంద్రం నుంచి తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. ఫిషింగ్ హార్బర్లు, పోర్టులు అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రామాయపట్నం పోర్టు 52.91 శాతం, మచిలీపట్నం పోర్టు 31 శాతం, మూలాపేట పోర్టు 32 శాతం, కాకినాడ గేట్ వే పోర్టు 24 శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. అదేవిధంగా ఫిషింగ్ హార్బర్లు త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకున్నామని. మార్చి 2026 నాటికి బోగాపురం ఎయిర్ పోర్టు పనులు పూర్తి చేసి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టబోతున్నామని తెలిపారు. 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. సాగర మాలకు కేంద్రం రూ. 866 కోట్లకు కేంద్ర బడ్జెట్ ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్స్, సీసీ కెమేరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు.

## అన్న క్యాంటీన్లలో అడ్వయిజరీ బాడీలు

మున్సిపల్ పరిపాలన శాఖపై సమీక్షలో సీఎం మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు సమాజంలో అడ్వయిజరీ బాడీలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణలో దాతలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా గుంతల రోడ్లు కనిపించడానికి వీలులేదు. తిరుపతిలో వందకు పైగా చెరువులు ఉన్నాయని అందుకే తిరుపతిని సిటీ ఆఫ్ ట్యాంక్స్ అంటారు. అదేవిధంగా విజయవాడ నగరంలో కెనాల్స్ ఉండటంతో విజయవాడను సిటీ ఆఫ్ కెనాల్స్ అంటారు. అదేవిధంగా విశా ఖపట్నంను సిటీ ఆఫ్ బీచెస్‌గా పిలుస్తారని పేర్కొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో ఏపీ టాప్‌లో నిలిచింది. అర్బన్ ఏరియాలో బెస్ట్ టాయిలెట్స్ గ్లోబల్ స్టాండర్డ్స్‌తో ఉండాలి. గత ప్రభుత్వం ఎయిమ్స్‌కు నీళ్లు కూడా ఇవ్వలేదు. నీళ్లు లేక ఓపీని కూడా నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నీళ్లు ఇచ్చాం. మొన్న రాష్ట్రపతి కూడా ఎయిమ్స్‌ను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేశాం. మొత్తం 73 పనులకు 30 పనులు మౌలిక సదుపాయాలకు టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. 199 అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతినెలా జాబ్ మేళాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర సాధన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వివరించారు. 8 లక్షల మెట్రిక్ టన్నుల గార్బేజ్‌ను అక్టోబర్ 2025 నాటికి తీసివేసే దిశగా లక్ష్యంగా పెట్టుకున్నాం. విశాఖపట్టణం, విజ యవాడ మెట్రో రైలు ఫేజ్ 1కు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపాం. ఏపీలో టిడ్కోలో ఉన్న పెండింగ్ పనులను టార్గెట్‌గా పెట్టుకుని పూర్తి చేసేందుకు ప్లాన్ చేసుకున్నట్లు వివరించారు.

## రోడ్లపై గుంతలు కనిపించకూడదు

ఆర్‌అండ్‌బీ శాఖపై సమీక్షలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా తనకు గుంతలున్న రహదారులు కనిపించకూడదని తెలిపారు. ఇప్పుడు రోడ్లు కాస్త బాగుప డ్డాయని ప్రజలు అంటుండటం సంతోషకరమన్నారు. అయితే ఇక్కడితోనే మనం ఆగిపోకూడదని సూచించారు. రోడ్ల మరమ్మతులు చేయడం, నిర్మించడం ఒక్కటే కాదని వాటి నిర్వహణ కూడా నిరంతరం సమర్థవంతంగా చేయాలని ఆదేశించారు. ఇప్పుడు మనం చేపట్టిన రోడ్లు నిర్మాణ పనులు నాలుగేళ్లలో పూర్తికావాలన్నారు. అర్బన్ ఏరియాలో కూడా ఎక్కడా గుంతలున్న రహదారులు తనకు కనిపించకూడద న్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే నిర్మిస్తు న్న రైల్వే వంతెనల నిర్మాణాల్లో సమన్వయం ఏర్పాటు చేసుకుని ఆ పనులు ప్రగతిని కూడా సమీక్షించుకోవాలని, రాష్ట్రంలో కనెక్టివిటీకి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడు తూ నెలాఖరులోపు రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రహదారులను గుంతల రహిత రహదా రులుగా మారుస్తామని చెప్పారు. 20,059 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చాలనే లక్ష్యంలో ఇప్పటికే జనవరి నెలాఖరుకు 14,168 కిలోమీటర్లు గుంతల రహితంగా మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామం నుంచి మండల కేంద్రం, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రహదారులు వేయా లనే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్నారు. 2026 మార్చి నెలాఖరులోపు మండల కేం ద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రహదారుల నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు.

## దేశంలోనే మొదటిసారి క్రీడా పాలసీ

క్రీడాశాఖపై సీఎం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు ఎక్కువ ప్రాధాన్య తను ఇస్తుంది. దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని అందించాం.హర్యానా కంటే గొప్ప పాలసీని రూపొందించాం. జాతీయ, అంతర్జాతీయ క్రీడలపై

- (మిగతా వివరాలు 9లో)

### డ్రాపవుట్స్ లేకుండా చూడండి
## పాఠశాల విద్యపై సమీక్షలో సీఎం ఆదేశం



అమరావతి (చైతన్య రథం): పాఠశాలల్లో ఎటువంటి డ్రాపవుట్స్ లేకుండా చూడాలని, బడి ఈడు పిల్లలంతా పాఠశాల నెట్‌వర్క్‌లోకి వచ్చేలా సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. అవసరమైతే బ్రిడ్జి కోర్సులను నిర్వహించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. లిటిగేషన్లకు తావులేకుండా ఉద్యోగుల సర్వీసు నిబంధనలను పటిష్టంగా అమలు పర్చాలని, యూనివర్శిటీల్లో ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సంబంధిత నోటిఫికేషన్‌ను సాధ్యమైనంత త్వరగా జారీచేయాలన్నారు. ఉన్నత విద్యలో తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలు ముందజలో ఉన్నాయని, అదేస్థాయిలో ఏపీని నిలిపేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అందుకు ఆఫ్ లైన్ కోర్సులతోపాటు ఆన్ లైన్ కోర్సులను పెద్దఎత్తున ప్రవేశపెట్టాలని సూచించారు. జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో టాప్ హండ్రెడ్‌లో నిలిచిన ఏపీ విద్యార్థి మనోజ్ఞ గుత్తికొండను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

### వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలపై
## దృష్టి పెట్టండి: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన అన్ని వసతి గృహాల్లో భద్రతా ప్రమాణా లను పెంచేందుకు సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి ఆర్‌టిజిఎస్ ద్వారా పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాంఘిక, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ శాఖల పనితీరును సమీక్షిస్తూ.. రాష్ట్రంలో ఎస్సీ సబ్ కేటగిరైజేషన్ అమలుకు ప్రభుత్వం రిటైర్డు ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఏకసభ్య కమిషన్‌గా నియమించిందన్నారు. కమిషన్‌కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సమాచారాన్ని వెంటనే అందజేయాలని సీఎం ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన నేటివ్, ఇన్కమ్, క్యాస్టు తదితర అన్ని రకాల సర్టిఫికేట్లను ఆన్ లైన్ ద్వారా తక్షణమే అందజేయాలని, ఉద్యోగాల్లో గిరిజను లకు రిజర్వేషన్ కల్పించే జి.ఓ.నెం.3 రద్దుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో కౌంటరు దాఖలు చేసే ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. గిరిజన హక్కులకు ఎటువంటి విఘాతం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మైనారిటీలకు రంజాన్ తోఫాను అందజేసే ఏర్పాట్లు చేయాలని, విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

# ఆర్థిక వృద్ధితో స్వర్ణాంధ్రకు బాటలు





(8వ పేజీ తరువాయి)

క్రీడాకారులకు ధ్యాస పెంచేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అందించాల్సి ఉంది. డిజిటల్ స్పోర్ట్స్‌కు ప్రాధా న్యత ఇవ్వాలి. ఫిజికల్ ఫిట్‌నెట్, స్కిల్ అప్ గ్రేడేషన్, వంటివి అధికారులు పరిశీల న లో ఉండాలి. ఒలింపిక్స్‌కు క్రీడాకారులను సిద్ధం చేయాలంటే ముందు నుంచి సరైన ప్రణాళిక ఉండాల్సిన బాధ్యత మన మీద ఉంది. కరణం మల్లేశ్వరి రజతం పథకం వస్తే పెద్దఎత్తున సత్కరించాం. అంతేకాకుండా మనమే దేశంలోనే మొట్టమొదటిసారి గా స్పోర్ట్స్ పాలసీని రూపొందించింది. చిత్తశుద్ధితో మంచి క్రీడాకారులను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆ శాఖ కార్యదర్శి వినయ్‌చంద్ మాట్లాడు తూ క్రీడా యాప్ ద్వారా చాలా క్రీడలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తున్నాం. కోచ్‌లకు సైతం ఈ యాప్ ద్వారా సూచనలు జారీ చేసినట్లు చెప్పారు. 2021 నుంచి ఉన్న 197 మంది క్రీడాకారుల్లో 189 మంది క్రీడాకారులకు బకాయిలు చెల్లించడం జరిగిందని తెలిపారు. 38వ నేషనల్ గేమ్స్‌లో గెలిచిన క్రీడాకారులకు నగదు ప్రోత్సా హకాలు అందిస్తాం. ఖేలో ఇండియా ద్వారా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసేందుకు కేం ద్రం సిద్ధంగా ఉంది. రాష్ట్రంలో రూ.100 కోట్లయినా పనులు పూర్తి చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. స్పోర్ట్స్ క్యాలెండర్‌ను సైతం సిద్ధం చేస్తున్నాం. స్పోర్ట్స్ డిజిటల్ సర్టిఫికేట్లను సైతం వాట్సాప్ ద్వారా అందించనున్నాం. పీపీపీ పద్ధతిలో స్పోర్ట్స్ అకాడమీని రూపొందిస్తున్నట్లు చెప్పారు.

### ఆర్థిక ఇబ్బందులున్నా జీతాలు, పెన్షన్లు, బకాయిలు

ఆర్థిక శాఖపై సమీక్షలో ఆ శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్ ఇచ్చిన ప్రజంటేషన్‌పై సీఎం స్పందించారు. గత ప్రభుత్వం వల్ల ఏర్పడ్డ నష్టాలు వెంటాడుతున్నా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఎనిమిది నెలల్లోనే రూ. 22,507 కోట్ల పాత బకాయిలు చెల్లించాం. ఇది ఈ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. సవాళ్లున్నా క్రమ శిక్షణతో పాత బకాయిలను కూడా తీర్చగలిగేలా ఆర్థికశాఖ పని చేయడం సంతోషకరం. ఇందుకు ఆ శాఖ అధికారులను అభినందిస్తున్నా. గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయి. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నాం. భవిష్యత్తు లోనూ ఎన్ని కష్టాలున్నా సరే ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర సహకా రంత అమరావతి, పోలవరం లాంటి పనులు కూడా చేపడుతు న్నామని, పెట్టుబడుల వ్యయం కింద నీటి పారుదల,రహదారులు తదితర పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేసినట్లు చెప్పారు. త్వరలోనే డీఎస్సీ నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపడతాం. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రావాల్సిన నిధులు ఎంత మేర రాబట్టగలుగు తామో ఆ మేర రాబట్టేలా పని చేయాలి. ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో గాడిలో పడా లంటే మరికొంత సమయం పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నా మని, ఇప్పటివరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటివరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు. స్థానిక సంస్థల బలోపేతం కోసం పంచాయతీలకు రూ.2,488కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74పథకాల ను రివైవ్ చేశామని వెల్లడించారు.

### వాట్సాప్‌లో డిజిటల్ హెల్త్ కార్డుల అనుసంధానం

వైద్యఆరోగ్య శాఖపై సమీక్షలో సీఎం మాట్లాడు తూ ఆరోగ్యసూచీలో ఏపీ దేశంలో ఏస్థానంలో ఉందో చూసుకుని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సేవలు అందించా ల్సిన బాధ్యత వైద్యులపై ఉందని సూచించారు. డిజిటల్ హెల్త్ కార్డులను వాట్సాప్‌లో లింక్ చేయాలి. మెడికల్ కాలేజీలు టైం బౌండ్ పెట్టుకుని పూర్తిచేయాలి. మెడికల్ ఇన్సూరెన్స్‌ను వీలైనంత త్వరగా చేపట్టాల్సి ఉంది. టాటా మోడల్ చిత్తూరులో విజయవంతం అయితే బిల్‌గేట్స్ కూడా మనతో కలిసి పనిచేసేందు కు ముందుకువస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రజలు అనారోగ్య బారినపడి చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడటానికి వీల్లేదు.ప్రభుత్వ అసుపత్రులు సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సైతం గర్భిణులకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా 11.45 లక్షల మంది చికిత్స పొందారు. అన్ని ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డ్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని వివరించారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగం గా కేంద్రం రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయని చెప్పారు. 5 స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందని వివరించారు. 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యం ఇస్తున్నా మని చెప్పారు. అందుకు 200 ఎకరాలు కావాల్సి ఉంది. పీఎంజేవైలో భాగంగా కేంద్రం నుంచి రూ.520 కోట్లు రావాల్సి ఉంది. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షలు బీమా ఇవ్వా లని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. గుండెకు భరోసా పేరుతో గుండె జబ్బులు ఉన్న వారిని ఆదు కుంటున్నామని తెలిపారు.

### పారదర్శకంగా ఉచిత ఇసుక

భూగర్భ గనుల శాఖపై శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జూన్ నెల నుంచి రాష్ట్రంలో అమలు చేస్తుండగా పూర్తిస్థాయిలో సెప్టెంబర్ నెల నుంచి అమలు చేస్తున్న ట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఉచిత ఇసుకను అందు బాటులో ఉంచుతున్నట్టు చెప్పారు. కొత్త రీచ్‌లను కూడా అందుబాటులోకి తెస్తున్నా మని రీచ్‌లలో కొత్తగా 15 శాతం రిజర్వేషన్లను వడ్డెర కులస్తులకు కేటాయించామని తెలిపా రు. రీచ్‌ల వద్ద సీసీ కెమేరాలు ద్వారా పర్యవేక్షణతో పాటు గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో కలెక్టర్లు రాత్రి పూటి తనిఖీలు కూడా చేస్తున్నారని చెప్పారు. వాట్సాప్ ద్వారా సమీక్షతో పాటు కృత్రిమ మేధను కూడా ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. ఇసుక రీచ్‌ల వద్ద వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ల ద్వారా సర్వేలు చేస్తున్న ట్టు వివరించారు.

### నాలుగు పాలసీలతో ఐటీ అభివృద్ధి

ఐటీ, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్‌పై సమీక్షలో ఆ శాఖ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ 4 పాలసీల ద్వారా ఐటీ రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం. విద్యార్థులకు 10 వేల మందికి సాంకేతికతంగా శిక్షణ ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. డిజిటల్ భారత్ నిధి పథకం కింద 4జీ టవర్లను ఏర్పాటు చర్యలు తీసుకున్నామని వివరించారు. హెచ్‌డీఎఫ్‌ఎసీతో అంకుర పరిశ్రమలకు ఎంవోయూ చేసుకున్నామని, 4.0 పాలసీ ద్వారా 2024-29 నాటికి రూ.40 వేల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.



చైతన్యరథం

# రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్దశ

- అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులతో కొత్త రూపు
- నాగార్జునసాగర్, అహోబిలం, సూర్యలంకలో పనులు
- త్వరలోనే పట్టాలెక్కనున్న మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు
- డీపీఆర్‌ల ఆమోదానికి కేంద్ర మంత్రి సానుకూల స్పందన
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్‌లపై చర్చ
- కేంద్ర సాయంపై కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కం దుల దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సాను కూలంగా స్పందించారు. మంగళవారం షెకావత్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వెలగపూడి సచివాలయంలో తన పేషీ నుంచి మంత్రి కందుల దుర్గేష్, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ దర్శన్ 2.0 కింద అభివృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని దుర్గేష్ కోరగా సానుకూలంగా స్పందించారు. మరో వారం పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని కేంద్రమంత్రి సమాధాన మిచ్చారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక శాఖకు దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్‌ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచ లం ఆలయ అభివృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోనున్నాయని వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 కింద బొర్రా గుహలు, లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ఇప్ప టికే బిడ్ వేసినట్లు చెప్పారు. శాస్కి స్కీమ్ కింద చేపడుతోన్న గండికోట ఫోర్ట్‌కు సంబ ంధించిన టెండర్లు ఇప్పటికే స్వీకరించినట్లు తెలిపారు. పర్యాటకులకు సాహసోపే తమైన అనుభవాలను కల్పించేందుకు సర్వత్రా సిద్ధమవుతుందని చెప్పారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని త్వరలోనే పట్టాలెక్కుతుం దని వెల్లడించారు. అందులో భాగంగా పుష్కర్ ఘాట్, హేవలాక్ వంతెనల ఆధునికీకరణ చేపట్టనున్నట్లు వివరించారు. ప్రసాద్ స్కీం కింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని చెబుతూ ఇప్పటికే మంజూరైన రూ.54.04 కోట్ల నిధుల్లో తొలి విడతగా రూ.13.69 కోట్లు వినియోగించామని, మిగిలిన 2, 3వ విడత నిధులు త్వరితగతిన మంజూరు చేస్తే మరో 5 నెలల్లో పనులు పూర్తవుతాయని కోరారు. గతేడాది సెప్టెంబర్ 19న నెల్లూరు జిల్లాలోని వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించామని వాటిని కూడా పరిశీలించి ఆమోదించాలని కోరారు. అదేవిధంగా మంగళగిరి, అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదన లను కూడా వీలైనంత త్వరగా ఆమోదిస్తే రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి పరుగులు పెట్టి స్తామని ధీమా వ్యక్తం చేశారు. టూరిజం ఎండీ ఆమ్రపాలి మాట్లాడుతూ రాష్ట్ర టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే పర్యాటక ప్రాంతాలు నూతన శోభను సంతరించుని తద్వారా యువతకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయ అవకాశాలు చేకూరు తాయని వివరించారు.

# ఫలించిన కేంద్ర, రాష్ట్ర మంత్రుల కృషి

- ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి నిధులు
- సీఎస్‌ఆర్ కింద ఫండ్‌కు సమ్మతి
- శ్రీకాకుళం జిలా, కుప్పంకు మేలు
- మంత్రి అచ్చెన్నతో సంస్థ ప్రతినిధుల భేటీ
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి నిధులు తీసుకుని రావడంలో కేంద్ర, రాష్ట్ర మంత్రుల కృషి, సమన్వయం ఫలించాయి. కేంద్ర పౌరవిమాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమష్టి కృషి ఫలితంగా ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు రాష్ట్రానికి నిధులు ఇచ్చేందుకు సమ్మతించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్‌ఆర్) కింద నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ పరిణామం సానుకూల ఫలితాలకు సంకేతంగా నిలుస్తుందని, జిల్లా అభివృద్ధికి దోహదం అవుతుందని సంబంధిత వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిధులతో పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, యూఎన్‌డీఎస్ కన్సల్టెన్సీ ప్రతి నిధులు, యునైటెడ్ నేషన్స్ డెవలెప్‌మెంట్ అథారిటీ ప్రతినిధులు కింజరాపు అచ్చెన్నాయుడుతో విజయవాడలో భేటీ అయి ఇందుకు సంబంధించిన చర్చలు జరిపారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాతో పాటే కుప్పం నియోజకవర్గానికీ రూ.10కోట్ల నిధులు అందనున్నాయి. ఇప్పటికే సీఎస్‌ఆర్ కింద ఇటీవల కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవతో రూ.50లక్షల విలువ చేసే కృత్రిమ పరికరాలను దివ్యాంగులకు అందించే కార్యక్ర మానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. ఇదే క్రమంలో సీఎస్‌ఆర్ ఫండ్‌ను మరింతగా ఈ ప్రాంత ప్రజలకు వినియోగపడే విధంగా కేంద్ర మంత్రి అలానే రాష్ట్రమంత్రి చొరవ చూపి తీసుకుని రావడంతో జిల్లా ప్రగతి మరింత పురోగమించనుంది. ప్రధానంగా నీటివనరుల అభివృద్ధి, సామాజిక అభివృద్ధి పనులు, వైద్య సదుపాయాల సౌకర్యం, మానవ వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఈ నిధులు వెచ్చించనున్నారు. నిధుల మంజూరుపై జిల్లా ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమంగా హౌసింగ్ సొసైటీ స్థలం విక్రయం

- చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘం వినతి
- ప్రజావినతుల కార్యక్రమంలో సమస్యలపై అర్జీలు
- అర్జీలు స్వీకరించిన వర్ల రామయ్య, బొల్లినేని



మంగళగిరి(చైతన్యరథం): నాల్గో తరగతి ఉద్యోగుల కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌కు చెందిన 300 కోట్ల విలువైన స్థలాలను అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర సంక్షేమ సంఘం సమితి సభ్యులు కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆ స్థలాలను అర్హులకు కేటాయించాలని కోరారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు అర్జీలు స్వీకరించారు.

– తాను చనిపోయినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి తన భార్య చెల్లెలు తన ఇంటిని ఆక్రమించుకుని తమపై దౌర్జన్యం చేస్తుందని నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలానికి చెందిన పి.వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారించి ఇంటిని కబ్జా నుంచి విడిపించాలని వినతిపత్రం అందజేశారు.

– ప్రభుత్వ భూ సేకరణలో భూమిని తీసుకుందని.. తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా తన తమ్ముళ్లు ఇబ్బంది పెడుతున్నారని కడప జిల్లా మైదుకూరు మండలం బ్రాహ్మణవీధికి చెందిన పి.రామారావు తెలిపారు.

తనను చంపేస్తామని గన్ పెట్టి బెదిరిస్తున్నారని.. తనకు రావాల్సిన వాటాను తనకు ఇప్పించేలా చూడాలని వేడుకున్నాడు.

– మాజీ సైనికులకు జీవనోపాధిలో భాగంగా ప్రభుత్వం తనకు స్థలం కేటాయించిందని.. దానికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చే లోపు మరో వ్యక్తి తనకు కేటాయించిన భూమిని ఆక్రమించుకున్నాడని చిత్తూరు జిల్లా పూతలపట్టు చింతమాకులపల్లికి చెందిన వి.రాకేష్ ఫిర్యాదు చేశారు. అతని నుంచి భూమి విడిపించి తనకు కేటాయించాలని అభ్యర్థించాడు.

– తాము గత 20 సంవత్సరాల నుంచి విజయవాడలో అద్దె ఇంట్లో ఉంటు న్నామని..తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మర్రి అంభిక వేడుకున్నారు.

– తమ భూములను ప్రభుత్వం భూసేకరణ కింద తీసుకొని నేటికీ పరిహారం ఇవ్వలేదని నెల్లూరు జిల్లా కలిగిరికి చెందిన గిరిజమ్మ, షేక్ ఖాజా రహంతుల్లా, షేక్ ఫరీదా, సీహెచ్ శివరామయ్య తెలిపారు. దీనిపై కోర్టుకు వెళ్లగా వెంటనే తమకు పరిహారం ఇవ్వాలని ఆదేశించినా అధికారులు పట్టించుకోవడంలేదని.. రావాల్సిన పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

– తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్‌లైన్‌లో తమ పేర్లను తొలగించి వేరొకరి పేర్లను ఎక్కించారని నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం మంచాలపల్లి గ్రామానికి చెందిన రాజాల తిరుపాలు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.





## నాసిరకం మద్యం తాగించి

# వేలాది పుస్తెలు తెంచిన నీచుడు జగన్

**- మద్యం ధరల గురించి హంతక వైసీపీ ముఠా మాట్లాడటం సిగ్గుచేటు**

**- మాజీ మంత్రి కేఎస్ జవహర్**



అమరావతి, (చైతన్యరథం) : వంద ఏనుగులు తిన్న రాబందు తీర్థయాత్రలు చేసినట్టు జగన్ రెడ్డి అండ్ కో మద్యం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని మాజీమంత్రి కేఎస్ జవహర్ ఎద్దేవా చేశారు. నాసిరకం మద్యంతో గత 5 ఏళ్లలో వేల కోట్లు లూటీ చేసి వేలాది మంది పేదల ప్రాణాలు తీసింది మీరు కాదా ? అని నిలదీశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడదల చేస్తూ జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ళలో వైసీపీ ముఠా చేసిన మద్యం మాఫియా కుంభకోణం వెలుగులోకి రావడంతో సిగ్గ లేకుండా ఎదుటివారిపై తప్పుడు ప్రచారం చేస్తారా? అని ప్రశ్నించారు. తమ హయాంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చేందుకు జగన్ తన నీలి మీడియా ద్వారా మద్యం ధరలపై ఫేక్ ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. మద్యం ధరలపై జగన్ రెడ్డి మాట్లాడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మద్యం ధరలపై మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డి అండ్ కో బ్యాచ్‌కు లేదన్నారు. గతంలో పేదలు తమ సంపాదనలో సగం మద్యానికి ఖర్చు పెట్టాల్సి వచ్చేదన్నారు. కూటమి ప్రభుత్వంలో వారి ఆదాయాన్ని మిగిల్చేందుకు తక్కువ ధరలకే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. క్వార్టర్ బాటిల్ రూ.99కే లభిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంలో మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ ద్వారా విక్రయాలు జరగడం వల్ల అవినీతికి తావులేదన్నారు. వైసీపీ జమానాలో డిజిటల్ పేమెంట్‌కు అనుమతి ఇవ్వకపోవడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వెళ్లాల్సిన రూ.వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కి మళ్లించారన్నారు. గత ఐదేళ్ల పాలనలో నాసిరకం మద్యం తాగి రాష్ట్రంలో 35లక్షల మంది అనారోగ్య పాలయ్యారన్నారు.

విషపూరిత మద్యం సరఫరా చేసి 30 వేల మంది ప్రాణాలను తీసి వారి భార్యల మాంగల్యాలను తెంచిన నీచుడు జగన్ రెడ్డి. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో మద్యం రేట్లు పెంచడం వల్ల పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి ఏకంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ పాపం నీది కాదా జగన్ రెడ్డీ అని నిలదీశారు. విషపూరిత మద్యంపై జగన్‌రెడ్డిని ప్రశ్నించిన చిత్తూరు జిల్లాకు చెందిన దళిత యువకుడు ఓంప్రతాప్‌ని హత్య చేసిన మీరు దోచుకోవడం, దాచుకోవడం గురించి మాట్లాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మద్యం నిర్వహణలో అవినీతిపై బహిరంగ చర్చకు జగన్ రెడ్డి అండ్ కో బ్యాచ్ సిద్ధమా? అని సవాలు విసిరారు.

# క్రీడల అభివృద్ధికి నిధులివ్వండి

- **కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయాతో ఎంపీ హరీష్, శాప్ చైర్మన్ రవినాయుడు విన్నపం**
- **సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి**



అమరావతి, (చైతన్యరథం): ఏపీలో క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, క్రీడాసౌకర్యాలు, వసతుల కల్పనకు నిధులు విడుదల చేయాలని కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయాను అమలాపురం పార్లమెంటు సభ్యుడు, పార్లమెంటరీ స్పోర్ట్స్ కమిటీ మెంబర్ జీఎమ్ హరీష్ బాలయోగి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సంయుక్తంగా కోరారు. మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో కేంద్రమంత్రిని వారిరువురూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీలో క్రీడల అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందజేశారు. తొలుత ఎంపీ హరీష్ మాట్లాడుతూ విజయనగరంలో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్ధతిలో ఖేలో ఇండియా ద్వారా నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉన్న యూత్ హాస్టల్స్ శిథిలావస్థకు చేరడంతో నిరుపయోగంగా మారాయని వివరించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ యూత్ హాస్టల్స్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి సంబంధించి నెహ్రూ యువజన కేంద్రం(ఎన్‌వైకె)కు సూచనలివ్వాలన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో అథ్లెటిక్ ట్రాక్, గ్రాస్ ఫుట్‌బాల్ మైదానం, ఇండోర్, అవుట్‌డోర్ సదుపాయాల కల్పనకు ఖేలో ఇండియా ద్వారా నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో కెనాయింగ్ అండ్ కయాకింగ్, రెజ్లింగ్ విభాగాలకు నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయాలని కోరారు. కాకినాడ, గుంటూరు ఏఎన్‌యూలో నేషనల్ సెంటర్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీల ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా రూ.237 కోట్లతో ఖేలో ఇండియా నిధులతో క్రీడా వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి గతంలో పంపించిన ప్రతిపాదనలపై పునరాలోచన చేసి క్రీడల అభివృద్ధికి సహకరించాలని శాప్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రమంత్రి మాండవీయ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యాచరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కల్పించండి

**- ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని పిలుపు**



గుంటూరు, (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శాసనసభ్యుడు మహమ్మద్ నజీర్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకుల డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఓటు హక్కుపై పట్టభద్రులలో అవగాహనకల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఇతర ముఖ్యాంశాలపై చర్చించారు. నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లలో ఎక్కువమంది తమ ఓటును వినియోగించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధిక సంఖ్యలో యువ గ్రాడ్యుయేట్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ నెంబర్ అంగిరేకుల వరప్రసాద్, నల్లగాటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

**- ప్రతి ఒక్కరు అభివృద్ధికి కృషి**

**- ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం**



రామకుప్పం, (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తుందని రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం రాష్ట్ర నేతలు డాక్టర్ సురేష్ బాబు, మునస్వామి మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద మండల స్థాయి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు అని ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి రాష్ట్ర బుద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తాడని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఉగాది పండుగ తర్వాత ఇళ్ల నిర్మాణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమ్మకు వందనం, రైతులకు చేయూత, తదితర వాటిని అమలు చేత్వరలొనే అమలు చేస్తారన్నారు. ఇప్పటికే తారు రోడ్ల మరమ్మత్తులు, సీసీ రోడ్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నూతన భవనాలు, తదితర వాటికి అవసరమైన నిధులను మంజూర అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహులు,ఆంజనేయ రెడ్డి, సీతాపతి, శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, చిన్నకృష్ణ, చలపతి, కన్నన్, గంట్లప్ప గౌడు, నందా రెడ్డి, కృష్ణ నాయక్, జయశంకర్, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేపల ఉత్పత్తిలో ఏపీదే అగ్రస్థానం

- **ఎంపీ వేమిరెడ్డి పశ్నకు కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం**
- **ఏపీ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన గడువు పొడిగింపు**



నెల్లూరు, (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎం ఎంఎస్‌వై) పథకం అమలు వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం లోక్‌సభలో పలు అంశాలపై ఆరా తీశారు. అంచనా పెట్టుబడి, చేపల ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సదుపాయాలు, మార్కెటింగ్ బలోపేతం చేయడం, మత్స్యకారుల సంక్షేమం వంటి వాటిల్లో సమస్యలను అధిగమించడం, పథకం వ్యవధి తదితర వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)ను 2020-21 నుంచి 2024-25 వరకు ఐదు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేస్తోందన్నారు. 2020-21 నుంచి ఇప్పటి వరకు అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు రూ.20,990 కోట్ల విలువైన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.8924 కోట్లన్నారు. ఇక పీఎంఎంఎస్‌వై కింద రూ.559.10 కోట్ల కేంద్ర వాటాతో మొత్తం రూ.2398.72 కోట్ల విలువైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయని వివరించారు. ఇక పథకం అమలులో పలు కీలక ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్రమంత్రి వివరించారు. 58 ఫిషింగ్ హార్బర్‌లు/ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌లు, 634 ఐస్ ప్లాంట్లు/శీతల గిడ్డంగులు, 2 స్మార్ట్ హెూల్‌సేల్ మార్కెట్‌లు, 202 రిటైల్ ఫిష్ మార్కెట్‌లు, 6694 ఫిష్ కియోస్కులు, 27189 యూనిట్లు చేపల రవాణా సౌకర్యాలు, 128 వాల్యూ యాడ్ ఎంటర్‌ప్రైజ్‌ల కోసం ఎంటర్‌ప్రైజ్‌లు, ఇ-మార్కెటింగ్ సదుపాయం వంటివి కల్పించామన్నారు. వీటితో పాటు సుమారు 12,000 రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్, 4,205 బయోఫ్లోక్ యూనిట్లు, 55,118 రిజర్వాయర్ కేజ్‌లు, 5,711 రేస్‌వేలు సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఇక పీఎంఎంఎస్‌వై కింద ఆంధ్రప్రదేశ్‌లో 64 రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్, 97 బయోఫ్లోక్ యూనిట్లు, 471 కేజ్‌లు, 4,715 కియోస్కులు, రిటైల్ అవుట్‌లెట్లు, 9 ఫిషింగ్ హార్బర్‌లు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 16 ఐస్ ప్లాంట్లు శీతల గిడ్డంగులు ఉన్నాయన్నారు. చేపల పెంపకం, ఆక్వాకల్చర్ వృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ముఖ్యంగా 2019-20లో వార్షిక చేపల ఉత్పత్తి 141.64 లక్షల టన్నులు ఉండగా 2022-23 నాటికి 175.45 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. ఎగుమతుల విలువ రూ.46,662 కోట్ల నుంచి 2023-24 నాటికి రూ.60,524 కోట్లకు పెరిగిందన్నారు. ఇక తలసరి చేపల వినియోగం 5-6 కిలోల నుంచి 12-13 కిలోలకు పెరిగిందని పేర్కొన్నారు. ఆక్వాకల్చర్ ఉత్పాదకతను హెక్టారుకు 3 టన్నుల నుంచి నుండి 4.7 టన్నులకు చేరిందన్నారు. చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉందని, రాష్ట్రంలో చేపల ఉత్పత్తి 2019-20లో 41.74 లక్షల టన్నులు కాగా 2023-24 నాటికి 51.58 లక్షల టన్నులకు పెరిగిందని వివరించారు. పీఎంఎంఎస్‌వై కాల వ్యవధి మార్చి 31, 2025తో ముగుస్తున్నందున, కేంద్ర క్యాబినెట్ ఆమోదం మేరకు, 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు పథకాన్ని పొడిగించామన్నారు.

# కేంద్రమంత్రి నిర్మలను కలిసిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం ఢిల్లీ పార్లమెంట్‌లో కేంద్రఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ను కలిసి మహాకవి గురజాడ అప్పారావు చిత్రపటాన్ని అందించారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇచ్చారని, ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి నిధులు కేటాయించడం శుభ పరిణామని కలిశెట్టి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని, విజయవంతంగా వారు మంచి పరిపాలన అందిస్తున్నారని ఆయన చెప్పారు. “గత ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రకృతి సంపదను కొల్లగొట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పిచ్చి లిక్కర్‌ని డిజిటల్ పేమెంట్లు అనుమతించకుండా అవినీతి సొమ్ము ను తాడేపల్లి ప్యాలస్ కు తరలించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారు. రాష్ట్రాన్ని రావణకాష్టం చేసి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారు. పోలవరాన్ని అటక ఎక్కించిన మీరు నేడు నీతులు మాట్లాడుతున్నారా? విశాఖ ఉక్కు పరిశ్రమకు జీవం పోసింది కూటమి ప్రభుత్వం కాదా? అటవీభూముల విషయం కావచ్చు,మద్యం కుంభకోణం కావచ్చు, మీరు, మీ పార్టీ నాయకులు చేసిన అన్ని దారుణాలపైన సమగ్ర విచారణ జరిపిస్తున్నాం తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించే బాధ్యత ఖచ్చితంగా తీసుకుంటాం. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు,కేంద్ర మంత్రి వర్యులకు కూడా మీ అవినీతిని, అక్రమాలను తెలియజేస్తాం. ప్రధాని నరేంద్రమోడీ దృష్టిలో కూడా మీ అవినీతి,అరాచకాలను తెలియజేస్తాం. మీరు 5 సంవత్సరాల్లో చేయని పనిని మేము కేవలం 7 నెలల్లో చేసి చూపిస్తుంటే ఓర్వలేక నేడు మీరు మా ముఖ్యమంత్రి మీద అసత్య ప్రచారాలు చేస్తున్న విధానం పద్ధతిగా లేదు. చంద్రబాబునాయుడు క్రిడిబులిటీ గురించి, ఆయన యొక్క మేధస్సు,ముందుచూపు గురించి మోదీ మొన్న ఢిల్లీ విజయోత్సవ సభలో మాట్లాడిన పరిస్థితి అప్పుడే మర్చిపోయారా? మీరు చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతున్నందుకు మీడియా మీద అసత్య ప్రచారలు చేయడం ఎంత వరకు సమంజసం? ప్రజలు అన్ని గమనిస్తున్నారు. గమనించారు కాబట్టే మీ పార్టీ ఆంధ్ర రాష్ట్రానికి చేసిన అన్యాయానికి తగ్గట్టుగా మీకు తూర్పు ఇచ్చారు. ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమయితే సలహాలు,సూచనలు ఇవ్వాలి కానీ ఈ విధంగా అబద్ధాలను చెప్పడం తప్పో/రైటో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. ప్రజలు అన్ని గమనిస్తారు కాబట్టే చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో అరెస్టు చేసి 53 రోజులు జైలులో పెడితే... రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో చేసిన ప్రొటెస్టులు చూడలేదా? తదుపరి జరిగిన ఎన్నికల్లో మీ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు ఇచ్చిన తీర్పు మర్చిపోయారా? అదే ప్రజలు మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కేజ్రీవాల్ తప్పు చేశాడు అని ప్రజలు నమ్మారు కాబట్టే ఆయనకు ఘోర ఓటమికి కూటమి భారీ విజయానికి ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పు చూశారు కదా. ఇప్పటికైనా చేసిన తప్పులకు సిగ్గుపడడం, సరిదిద్దుకోవటం, ప్రచ్ఛాత్తాపం పడడం వంటివి చేయాలి కానీ ఇలా మీ పార్టీ విధానమైన అబద్ధాలను చెప్పడం దయచేసి మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.” అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు.

# గంజాయి సేవిస్తున్న యువకుల్ని పట్టుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం (చైతన్యరథం): పట్టణంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్ను మంగళవారం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను ఎమ్మెల్యే పట్టుకున్నారు. వారిని ఆరా తీయగా గంజాయి సేవించినట్లు గుర్తించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలోని యువత ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “పోలీసు వ్యవస్థ ‘సంకల్పం’ పేరుతో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. అయినా ఇంకా మార్పు రావట్లేదు. ప్రజలు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి” అని ఎమ్మెల్యే కోరారు. స్వయంగా ఎమ్మెల్యేనే గంజాయి సేవిస్తున్న యువతను పట్టుకొని పోలీసులకు అప్పగించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# కలవరపెడుతోన్న బర్డ్ ఫ్లూ... ఉభయగోదావరి జిల్లాలో చికెన్, కోడిగుడ్డు బంద్



తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా బర్డ్స్ ఫ్లూ వైరస్ కలకలం రేపుతుంది. కానూరులో బర్డ్స్ ఫ్లూ వైరస్ కలవరపెడుతున్న నేపథ్యంలో ఇటు సీతానగరం మండలం, మిర్తిపాడులో కూడా బర్డ్ ఫ్లూ కలవరం సృష్టిస్తోంది. మిర్తిపాడు గ్రామానికి చెందిన సత్యనారాయణకు చెందిన కోళ్ల ఫారంలో ఒకే రోజు 8వేలుకు పైగా కోళ్లు మృతవాత పడ్డాయి. దీంతో అధికారులు అప్రమత్తమై మిర్తిపాడు గ్రామాన్ని కిలోమీటర్ ఉన్న ఏరియాను రెడ్ జోన్‌గా.. ఆనుకుని ఉన్న 10 కిలోమీటర్ల ప్రాంతమంతా బఫర్ జోన్‌గా జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రకటించారు. ఈ క్రమంలోని గ్రామమంతా కూడా పంచాయతి అధికారులు, వైద్య సిబ్బంది శానిటేషన్ పనిలో పడ్డారు. సీతానగరం మండలంలో చికెన్‌కు నో ఎంట్రీ అంటూ అధికారులు అనౌన్స్మెంట్ కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కోళ్ల ఫారంలో ఉన్న మిగిలిన కోళ్లను కూడా మృతవాత పడుతుండడంతో సమీపంలోని ఆరడుగుల గొయ్యి తీసి పూడ్చివేశారు అధికారులు. డిస్టిక్ యానిమల్ అధికారి శ్రీనివాస్ సమక్షంలో చనిపోయిన కోళ్ల స్వాబ్స్ ద్వారా శాంపిల్‌ను కలెక్ట్ చేసి వైద్య పరీక్షలను వెటర్నరీ డాక్టర్లు నిర్వహించారు. ప్రస్తుతం మిర్తిపాడు గ్రామంలో కోళ్ల ఫారం ఆనుకుని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద కూడా అధికారులు అలెర్ట్ అయ్యారు. రెడ్ జోన్‌కి దగ్గరలో ఈ హైస్కూల్ ఉండడంతో ఉపాధ్యాయులు, అక్కడ విద్యార్థులు కూడా ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉదయాన్నే హైస్కూల్ ఆవరణలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు వైద్యులు. భోజనాల సమయంలో ఈగలు అధికంగా వాలుతున్నాయంటూ విద్యార్థులు, కోళ్ల ఫారం సమీపంలో ఉన్న స్థానికులు వెల్లడించారు. అధికారుల పర్యవేక్షణలో కోళ్ల ఫారంలోని మిగిలిన కోళ్లపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు వైద్యులు. ఇప్పటికే 8000 పైగా కోళ్లు చనిపోగా.. ఫారంలో మిగిలిన కోళ్లుకు ఫీడ్ పెట్టడం మానేసారని, ఇదే తరహాలో చనిపోయే అవకాశాలున్నట్లు వెటర్నరీ వైద్యులు అంచనా వేస్తున్నారు. అయితే సమీప గ్రామ ప్రజలు కొన్ని రోజులు చికెన్ తినడం మానేస్తే మంచిదని సూచిస్తున్నారు అధికారులు. కోడిగుడ్లు కూడా తినకుండా కొన్ని రోజులు దూరంగా ఉండాలని మైక్‌లో ప్రచారం చేస్తున్నారు.


# 1/70చట్టం పటిష్టంగా అమలు చేస్తాం : కిడారి

## గిరిజన ప్రాంత ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు




అరకు /తణుకు (చైతన్యరథం): ఆదివాసీ ప్రాంతంలో 1/70చట్టాన్ని కూటమి ప్రభుత్వము పటిష్టంగా అమలు చేస్తుందని, వైసీపీ ప్రలోభాలకు ఆదివాసులు ఎవ్వరు లొనుకావొద్దని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గ కేంద్రంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక విలేకర్ల సమావేశం నిర్వహించిన విలేకర్లతో మాట్లాడుతూ... ఆదివాసీ హక్కులను ఎవ్వరు భంగం కలిగించినా పార్టీ పదవులకు రాజీనామా చేసి ఉద్యమిస్తామని అన్నారు. 1917 నుంచి 1959 దాక చేసిన చట్ట సవరణలు అన్ని ఆదివాసీ ప్రాంతంలో సర్వ హక్కులు అదివాసులదేనని స్పష్టం చేశారు. 1960సంవత్సరం శ్రీకాకుళం రైతంగా సాయుధ పోరాటం భూమి కోసం జరిగిన ఉద్యమంలో అనేకమంది పోరాట త్యాగ ఫలితమే 1/70చట్టం అని ఆదివాసీ ప్రాంతంలో గిరిజన నేతరులతో పాటు ప్రభుత్వం కూడా గిరిజననేతరే అని సమతా జడ్జిమెంట్లో సుప్రీం కోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదోవ షెడ్యూల్ భూభాగంలో సర్వహక్కులు ఆదివాసులుదేనని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 244లో స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జీవో నెం.3 రద్దు అయినప్పుడు కనీసం రివ్యూ పిటిషన్ వేయలేని దౌర్భాగ్య స్థితిలో అనాడు వైసీపీ నేతలు ఉన్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయంలోనే ఐటీడీఏల ఏర్పాటు చేయడం జరిగిందని, 275 జీవో తీసుకొచ్చి అదివాసులతోనే అన్‌ట్రినెడ్ డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించమని విద్య అబివృద్ధి కోసం ప్రాథమిక పాఠశాలలు జూనియర్ కాలేజీలు, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు అలాగే ఏజెన్సీలో బస్ డిపో, హాస్పిటల్స్‌తో పాటు ఏర్పాటు చేశామని కిడారి శ్రావణ్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో విదేశి అంబేద్కర్ విద్యను బెస్ట్ అవైలబుల్ స్కూల్ సిట్స్ రద్దు చేసారని, ట్రైకర్ ద్వారా అనేక సబ్సిడీ ఋణాలు పీవీటీజీ ఇతర కులాలకు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ఏ ఒక్కరికీ కూడా ఇవ్వలేని దద్దమ్మ పరిపాలన సాగించారని మండిపడ్డారు. ఆదివాసీ ప్రజలను వైసీపీ నేతలు మోసం చేయడం మానుకోవాలని, లేదంటే చూస్తూ ఊరుకునేది లేదని కిడారి శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు.

# వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి




శ్రీకాకుళం (చైతన్యరథం): రైతు సమాఖ్య రిజిస్ట్రీపై అవగాహన దేశంలోని రైతులందరికీ 11 అంకెలతో ప్రత్యేక ఐడీని కేటాయించేందుకు ప్రభుత్వం రైతు సమాఖ్య రిజిస్ట్రీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని సుభద్ర, అరసాడ గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం ఏవో శ్రావణ్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం వల్ల రైతుల సమగ్ర సమాచారం భద్రపరిచే డిజిటల్ డేటాబెస్, వారి భూ యాజమాన్య రికార్డులు, పంట వివరాలు, ఇతర సంబంధిత వ్యవసాయ సమాచారం రిజిస్ట్రీలో పొందుపరిచే అవకాశం ఉందన్నారు. దీంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందే అవకాశం ఉందన్నారు. రైతులకు రుణసదుపాయాలు పొందడం, కిసాన్ కార్డ్, బీమా ప్రయోజనాలు వంటివి పొందే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం రైతులు ఆధార్ నంబరు, ఆధార్ లింక్ మొబైల్ నంబరు, భూమి రికార్డుల నమోదు వంటి అంశాలు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధానిత ఫోన్ నంబర్, భూమి రికార్డుల వివరాలతో సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలి. రైతుల ఎదుటే ఆయా వివరాలను సిబ్బంది అప్‌లోడ్ చేస్తారు. రైతుల ఆధార్ నంబర్‌కు అనుసంధానమైన ఫోన్‌కు వచ్చే ఓటీపీ నంబరు చెబితే నమోదు చేస్తారు. లేదా బయోమెట్రిక్ విధానం ద్వారా కూడా నమోదు చేస్తారు. స్థానికంగా లేని రైతులు తమ గ్రామంలోని ఆర్ఎస్‌కే సిబ్బందిని ఫోన్‌లో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవచ్చు.

# వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి

బలిజిపేట (చైతన్యరథం): డీఈసీ మాత్రలను ప్రజలకు మింగించడంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశవర్కర్లు, అంగన్వాడీలు కీలక పాత్ర వహించాలని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. మండలంలోని గంగాడ, నారన్నాయుడువలస గ్రామాల్లో మంగళవారం ఫైలేరియా మాత్రల సామూహిక పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. చిన్నారులకు ఈ మాత్రలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అంగన్వాడీలను అడిగి తెలుసుకొన్నారు. ఈ వ్యాధిగ్రస్థులకు అక్కున చేర్చుకొని సరియైన వైద్య సేవలందించాలన్నారు. ప్రజలకు ఈ వ్యాధి లక్షణాల గురించి, వీటి ఆవశ్యకత గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో గళాపల్లి పీహెచ్సీ పర్యవేక్షకులు వెంకటరమణ, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి : పీతల



మల్కిపురం (చైతన్యరథం): ఉభయ గోదావరి గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయాలని లక్కవరంలోని ఎం.జీ గార్డెన్స్ నందు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార సమీక్షా సమావేశంలో ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మాట్లాడుతూ... రాజోలు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ప్రతి 30 మంది ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జ్‌ను నియమించడం జరిగిందని, ఆ ఇన్‌ఛార్జ్ ఎన్నికలలోపు ప్రతి ఓటర్‌ను మూడుసార్లు కలిసి పేరాబత్తుల రాజశేఖరంకు ఓటేయాలని అభ్యర్థించాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకురాలు మాజీమంత్రి పీతలసుజాత మాట్లాడుతూ... రాజోలు నియోజకవర్గం నుండి రాజశేఖర్‌కు భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటును మాత్రమే వేయాలని ఓటరును అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి అయ్యాజీ వేమా, రెడ్డి అనంతకుమారి, చిటికెల రామ్మోహన్ రావు, గుబ్బల శ్రీనివాస్, గుండుబోగుల పెద్దకాపు, అడబాల సత్యనారాయణ, మంగెన భూదేవి, అడబాల యుగంధర్, చాగంటి స్వామి, కేత శ్రీనివాస్, తాడి మోహన్, గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల విజయం ఖాయం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- 22, 23 డివిజన్లలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ఖాయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని 22 - 23 డివిజన్లలో పేరాబత్తులకు మద్దతుగా పరిశీలకులు బొళ్ల వెంకటకృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు అత్తి సత్యనారాయణ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకుని కరపత్రాలు అందజేసి పేరాబత్తులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలిచి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజ్ఞానవంతుడు పేరాబత్తుల రాజశేఖరానికి వేయాలని గ్రాడ్యుయేట్లను కోరారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాజశేఖర్‌ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ రాజమండ్రి అర్బన్‌లో సుమారు 17280 ఓట్లు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన రోజుల్లో కంటే గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ నష్టపోయిందన్నారు. గత పాలకులు చూపిన నష్టాల వలన అప్పు తీసుకొచ్చి అప్పు తీర్చే పరిస్థితి నేడు లేదన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ప్రచారానికి ముందుగా క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర స్థాయి నాయకులు, మహిళా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఎన్నికల్లో ప్రతిఓటు కీలకమే : భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): కడియం మండలం కడియం గ్రామంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కడప జిల్లా పులివెందుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి, టీడీపీ ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, పరిశీలకులు ఎం.తేజోవతి, డీ. నాథ్‌బాబు, కడియం టీడీపీ మండల అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, జనసేన నాయకులు ముద్రగడ జిమ్మి, గట్టి సుబ్బారావు, బీజేపీ నాయకులు బొరుసు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ... ఉభయ గోదావరి జిల్లాల కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇది సాధారణ ఎన్నికల కంటే అధికంగా పనిచేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ కూటమి కార్యకర్తలు, గ్రాడ్యుయేట్స్ గుర్తించి పోలింగ్ రోజున కచ్చితంగా ఓటు వేసేలా బాధ్యత తీసుకోవాలని ప్రతిఓటు కీలకమేనన్నారు.



## పేరాబత్తుల గెలుపుకై ఎమ్మెల్యే అయితాబత్తుల ఎన్నికల ప్రచారం



అమలాపురం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం, అమలాపురం పట్టణం 2, 4, 28, 29, 30వ వార్డులలో నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అమలాపురం పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేతాజీ, బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, యెడిద శ్రీను, ప్రసాద్, కంచిపల్లి అబ్బులు, జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, కర్రి రామస్వామి, మాకిరెడ్డి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల జీవనోపాధి పెంపొందించడానికి చర్యలు

- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్లాట్ ఫాంలలో విక్రయించుకునే వెసులుబాటు
- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



ఢిల్లీ/ఏలూరు (చైతన్యరథం): స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధి పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిలో భాగంగా ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్లాట్ ఫాంలలో ఉత్పత్తులు విక్రయించుకునే వెసులుబాటు కల్పించినట్లు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. స్వయం సహాయక బృందాలు ఆన్‌లైన్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంల యాక్సెస్, వినియోగానికి సంబంధించి ప్రభుత్వం ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో గ్రామీణ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ఉనికిని పెంచడానికి చేపట్టిన కార్యక్రమాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో స్వయం సహాయక సంఘాల ఉనికిని పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ స్వయంప్రతిపత్త సంస్థల ద్వారా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా కార్యక్రమాలు చేపట్టిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కోసం చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ కింద అమెజాన్‌కు693, ఫ్లిప్‌కార్ట్‌కు744, విల్లా మార్ట్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు 830 స్వయం సహాయక సంఘాల అనుసంధానాన్ని ఇన్‌స్టిట్యూట్ సులభతరం చేసిందని, స్కిల్ అక్విజిషన్, నాలెడ్జ్ అవేర్‌నెస్ కింద 3000 మంది ట్రైనీలకు ఇ-కామర్స్‌పై ఏడు రోజుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ పూర్తయిందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఓ.ఎన్.డి.సి ద్వారా దేశవ్యాప్తంగా మార్కెట్‌లను యాక్సెస్ చేయడాన్ని సులభతరం చేస్తుందని, భారతదేశంలోని 160పైగా నగరాల్లో తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పిస్తుందని, రైతులకు, ఎఫ్.పి.ఓ సంస్థలకు డిజిటల్ సాధికారత, మార్కెట్ యాక్సెస్‌ను అందిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. మంత్రిత్వశాఖ ఎనేబుల్మెంట్, మార్కెటింగ్ టీమ్ పథకాన్ని ప్రారంభించిందని, ఇది ఓ.ఎన్.డి.సిలో 5 లక్షల చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను ఆన్‌బోర్డ్ చేయడానికి రూపొందించబడిందని, ఎస్.ఐ.డి.బి.ఐ వంటి ఫండింగ్ ఏజెన్సీలు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్, గ్రామీణ్, సత్వ ఏజెన్సీలు స్వయం సహాయక సంఘాలను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చడానికి, తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలుకల్పిస్తున్నాయని, ఒక మిలియన్ మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడం కోసం కేంద్ర సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఓ.ఎన్.డి.సి నెట్వర్క్‌లో దాదాపు 7 లక్షలకు పైగా విక్రేతలు, సర్వీస్ ప్రొవైడర్లు ఉన్నారని, 50 వేలకు పైగా స్టార్టప్‌లు, విద్యార్థులు, వ్యాపార నాయకులు, బ్యూరోక్రాట్‌లు 14 భాషల్లో డిజిటల్ వాణిజ్యంలో విజయం సాధించడానికి వీలుగా ఓ.ఎన్.డి.సి హ్యాండ్‌బుక్‌ను అభివృద్ధి చేసిందని, ఓ.ఎన్.డి.సి సహాయక్ వాట్సప్ చాట్ 5 భాషలలో అందుబాటులో ఉందని, మరో 22 భాషలకు విస్తరిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. స్వయం సహాయక బృందాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి దీనదయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ 2023 జులైలో ఇ-కామర్స్ చొరవతో ఈ-ఎస్.ఎ.ఆర్.ఎ.ఎస్ మొబైల్ యాప్‌ను ప్రారంభించిందని, ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌ను ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియో-మార్ట్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానం చేశారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఈ-కామర్స్ ప్లాట్ ఫారం బోర్డుల్లో దేశవ్యాప్తంగా 32,437 స్వయం సహాయక సభ్యులకు అవకాశం కల్పించగా ఏపీలో 6,462 మంది స్వయం సహాయక సభ్యులను చేర్చినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారు.

## కూటమి అభ్యర్థి రాజశేఖరంను గెలిపించండి



పి.గన్నవరం (చైతన్యరథం) : రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం నియోజకవర్గం మండలంలో పర్యటించారు. ఎన్డీయే అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజశేఖరంను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు పట్టభద్రులందరూ కృషి చేయాలని గ్రేస్ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో... గుత్తుల రామకృష్ణ, నిమ్మకాయాల శేషు, యల్లమెల్లి నాగేంద్ర, పెదపూడి రాము, ముషిణి వెంకటేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ అంటే భయంతోనే జగన్ రానంటున్నాడు

●అసెంబ్లీ కమిటీ హాల్‌లో విప్‌లతో చీఫ్ విప్ జీవీ సమావేశం



అమరావతి (చైతన్యరథం): చేసిన తప్పులకు ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందో అన్న భయంతోనే మాజీ సీఎం జగన్ అసెంబ్లీకి రానంటున్నాడని ఎద్దేవా చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అంతమాత్రం దానికి అతడిని, వైసీపీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించింది ఎందుకని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేందుకు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నది అన్న విషయం కూడా మరిచిపోయి, సభకు రానంటూ ప్రజాస్వామ్యం అంటే అతడికి ఉన్న చిన్న చూపుని చాటుకుంటున్నారన్నారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో విప్‌లు అందరితో అసెంబ్లీ సమావేశాల సన్నాహక సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు చీఫ్ విప్ జీవీ. ఈ నెల 22,23 తేదీల్లో ఎమ్మెల్యేల కోసం అవగాహన సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సులకు ముందు రోజు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, తర్వాతి రోజు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారని వెల్లడించారు. అవగాహన సదస్సుల నిర్వహణతో పాటు సభా సంప్రదాయాలు పునరుద్ధరించేలా, సభా గౌరవ మర్యాలు పెంచేలా ఈసారి సమావేశాల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జగన్ తీరుని తీవ్రంగా తప్పుబట్టారు జీవీ. జగన్ అసెంబ్లీకి రాననడంపై స్పందిస్తూ అది ఎంత వరకు సమంజసం అని నిలదీశారు. గతంలో ఏ నాయకుడు ఇలా వ్యవహరించలేదన్నారు. జగన్ అడిగే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాల్సింది ప్రజలని, సభ కాదన్నారు. అతడికి కనీసం ఆ ఇంగిత జ్ఞానం కూడా లేదన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలు చర్చిస్తే తప్పక సమాధానం ఇస్తామన్నారు. కానీ ప్రజా సమస్యలపై ఆసక్తి లేదు కాబట్టే జగన్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. సభకు రాకుండా ఎవరైనా ప్రజాసొమ్మును జీతాలుగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. సభానాయకుడు సీఎం చంద్రబాబు అసెంబ్లీకి ప్రతిసభ్యుడు రావాలని అనేకసార్లు చెప్పడం జరిగిందన్నారు. అందుకే హాజరు విషయంలో విప్‌లు అందరు కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించామన్నారు. అసెంబ్లీని ప్రజాసమస్యలకు వేదికగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తామన్నారు.

## నేరమయ రాజకీయాలపై 'సుప్రీం' వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు

●నెయ్యిలో కల్తీ జరిగిందనడం చంద్రబాబు కట్టుకథ అన్న జగన్... సిట్ అరెస్ట్‌లపై ఏమంటారు?: ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం చేసిన తాజా వ్యాఖ్యలు అవినీతి, విద్వేష రాజకీయాలను నమ్ముకున్న వైసీపీ వంటి పార్టీలకు చెంపపెట్టని, జగన్ తన పార్టీని హత్యా రాజకీయాల పునాదులపై నిర్మించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. " క్రిమినల్ కేసులున్న వారు చట్టసభల్లో అడుగుపెట్టి, పరిపాలకులు అయితే ఎలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయో చెప్పడానికి రాష్ట్రమే పెద్ద ఉదాహరణ. గడచిన ఐదేళ్లలో నేరమయ రాజకీయ నేపథ్యం ఉన్నవారి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఎంతటి నష్టాన్ని చవిచూసిందో, దానిప్రభావం నుంచి నేటికీ బయటపడలేక ప్రజలు ఏవిధంగా బాధలు పడుతున్నారో చూస్తూనే ఉన్నాం. అవినీతి, దోపిడీలకు పాల్పడటం.. తమను ప్రశ్నించిన వారికి భూమ్మీద స్థానం లేకుండా చేయడం, తమ నేరప్రవృత్తిని, దుర్మార్గాలను కప్పిపుచ్చుకోవడానికి పార్టీలు, వ్యక్తులపై ఎదురుదాడి చేయడం, దుష్ప్రచారం చేసి బురదజల్లడం వంటి నీతిమాలిన రాజకీయాలను ప్రజలు స్వయంగా చూశారు. అన్నీ మౌనంగా భరించి, చివరకు వారికి అవకాశం రాగానే ఓటు అనే ఆయుధంతో రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న రాజకీయ విషనాగుల్ని తరిమికొట్టారు. జగన్‌రెడ్డి పాలన అంతా విచ్చలవిడి అవినీతి... విశృంఖల దోపిడీలు తప్ప, ప్రజలకు పనికొచ్చే.. రాష్ట్రానికి ఉపకరించే ఒక్క పనీ జరగలేదు. గత పాలకులు అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి అధికారం చేపట్టి, చివరకు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి, ప్రజల్ని అన్నిరకాలుగా పీల్చిపిప్పిచేశారనేది విజ్ఞులైనవారు కాదనలేని వాస్తవం. పవిత్రమైన తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యిని కల్తీచేశారని, ధనాశతో భక్తుల మనోభావాలతో ఆటలాడారని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినప్పుడు ఆయన వ్యాఖ్యల్ని జగన్ రెడ్డి తప్పుపట్టారు. తన ప్రభుత్వంలో నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని, నెయ్యిసరఫరా టెండర్లు పారదర్శకంగానే నిర్వహించామని చెప్పుకున్నారు. నెయ్యికల్తీ అనేది చంద్రబాబు సృష్టించిన రాజకీయవ్యవహారంగా జగన్ అడ్డగోలుగా కొట్టిపారేశారు. మరిప్పుడు తాజాగా సీబీఐ నేత్రత్వంలోని సిట్ చేసిన అరెస్ట్‌లపై జగన్ ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నిస్తున్నాం. ఏ.ఆర్ డెయిరీ తప్పుడు ధృవీకరణపత్రాలతో టెండర్లు కొట్టేసి, అవసరమైన నెయ్యిని సరఫరాచేసే సామర్థ్యం తమకు లేకపోయినా ఉన్నట్టు నాటి జగన్ ప్రభుత్వాన్ని నమ్మించి టెండర్లు దక్కించుకున్నట్లు తేలింది. రూర్కీ (ఉత్తరాఖండ్) లోని భోలేబాబా డెయిరీ నుంచి ప్రారంభమైన కల్తీనెయ్యి కథ బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్‌లతో పాటు, తిరుపతి జిల్లా పెనుమాకలోని వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా, తమిళనాడులోని దిండిగల్‌లో ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్ ల అరెస్ట్ లవరకు చేరింది. తీగలాగితే డొంక కదిలినట్టు నెయ్యి కల్తీ వెనకున్న ప్రతి ఒక్కరి గుట్టు రట్టు కానుంది. ఈ వ్యవహారంలో జగన్ ప్రభుత్వంలోని టీటీడీ పెద్దలతో పాటు, అధికారుల పాత్ర ఎంతనేది విచారణలో తేలుతుంది. కల్తీ నెయ్యి దొంగలే కాదు.. అడవుల ఆక్రమణదారులు.. మద్యం మాఫియా ఆగడాలు కూడా అతిత్వరలోనే బయటకు వస్తాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## దేశానికే దిక్సూచిగా నిలుస్తున్న శాస్త్ర సాంకేతికాంధ్ర

**వాట్సప్ పాలన ప్రారంభించిన తొలిరాష్ట్రంగా ఏపీ నిలవడం గర్వించదగ్గ విషయం : మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా విజ్ఞానాధారిత ఆర్థికవ్యవస్థ నెలకొల్పాలన్న సీఎం చంద్రబాబునాయుడు ఆశయాన్ని ఐటీ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్నారని, ప్రతి పౌరుడు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకొనే విధంగా కూటమి ప్రభుత్వం మెరుగైన పౌర సేవలు అందించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం అభినందనీయమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. "కాలు కదపకుండా, కాలయాపన లేకుండా, కాగితం అక్కర లేకుండా, కార్యాలయాలు, అధికారుల చుట్టూ, కాళ్లరిగేలా తిరిగే అవసరం లేకుండా... సేవలు అందించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. అంతా ఆన్లైన్, టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడంలో దేశంలోనే ముందుండే సీఎం చంద్రబాబునాయుడు కలల రూపమే వాట్సాప్ గవర్నెన్స్. దానిని నేడు ప్రతి ఒక్కరి సామాన్యుడి చేతిలో వున్నమొబైల్ ఫోన్ నే పాశుపతాస్త్రంగా మార్చారు ఐటీ మంత్రి లోకేష్. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సప్ గవర్నెన్స్‌తో ప్రజలకు అందించే పౌరసేవల స్వరూపమే మారిపోయింది. సుపరిపాలన, అరమరికలు లేని పారదర్శకమైన జవాబుదారిపాలనను హక్కుగా పొందేందుకు ప్రజలు కూడా ఎదురు చూస్తున్న ప్రస్తుత తరుణంలో వారి ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేయాలని మంత్రి లోకేష్ నిర్ణయించడం అభినందనీయం. ఇండియాలో వాట్సప్ పాలన ప్రారంభించిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నిలవడం గర్వించదగ్గ విషయం." అని మోహనకృష్ణ తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటుదాం : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటుదామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని గెలిపించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కానుకగా ఇద్దామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పొడపాటి తేజస్వి, సింహాద్రి కనకాచారితో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో ఉన్న పట్టభద్రులను కలిసి ఎన్డీయే కూటమి ప్రభుత్వమునకు అండగా నిలవాలని కోరాలని, ఎన్నికల్లో హామీనిచ్చిన విధంగా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకము చేసి చదువుకున్న యువతకు అండగా నిలిచారని, రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక కంపెనీలు తీసుకోచ్చే సత్తా నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని, యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వటం కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఇవన్ని పట్టభద్రులకు వివరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా 39 వ డివిజన్ గుజ్జనగుండ్లకు చెందిన నారాయణమ్మకు అనారోగ్యానిమిత్తం ఎమ్మెల్యే గళ్ళా మాధవి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన 2 లక్షల 9 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

## ఆలపాటిని గెలిపించండి : గొట్టుముక్కల ప్రచారం



పెడన (చైతన్యరథం): నియోజకవర్గంలోని పెడన రూరల్ మండలంలో చోడవరం, ఎస్‌విపల్లె గ్రామాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజు, మండల టీడీపీ కార్యదర్శి శీరం ప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ మండల, గ్రామ ముఖ్యనాయకులు హాజరైయ్యారు. ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మంచి వ్యక్తి నిరాడంబరుడు, విద్యావేత్త అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని బలపరచండి : టీడీపీ ఎమ్మెల్యే కన్నా పిలుపు



సత్తెనపల్లి (చైతన్యరథం): ఈనెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆ దిశగా నియోజకవర్గంలో కూటమి నేతలు విశేషంగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణాపురం గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఫైర్ స్టేషన్, ఏజీ కేఎం కళాశాల ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో కన్నా పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పట్టభద్రులు మరియు గ్రాడ్యుయేట్స్ అందరూ మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి బలపరిచిన అలపాటి రాజాకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తుందన్న ఆయన... రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల జాప్యంపై ఎమ్మెల్యే కోటంరెడ్డి ఆగ్రహం

**- వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు**



నెల్లూరు, (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు రోడ్ పనుల్లో జాప్యం జరుగుతుండడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆర్అండ్‌బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదలకూరు రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం అవుతుండడంతో పలువురు స్థానికులు ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే రూరల్ ఎమ్మెల్యే ఆర్ అండ్ బీ అధికారులకు ఫోన్ చేసి 24 గంటల లోపల రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావాలని లేకుంటే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా పనులు ఉండాలని అధికారులకు సూచించారు.

ఆమంచర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గత మూడు ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా తనను ఆదరించి మెజారిటీ ఇచ్చిన గ్రామాలలో ఆమంచర్ల గ్రామం ఒకటని గుర్తు చేసుకున్నారు. ఎన్నికలవేళ మాత్రమే పార్టీ జెండాలు, అజెండాలు ఉంటాయన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉండవని స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల పంచాయతీ, అప్పయ్యకండ్రిగ గ్రామంలో 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే ఆమంచర్ల గ్రామానికి కోటి 50 లక్షల రూపాయల నిధులను అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కందుకూరు రమణమ్మ, ఉపసర్పంచ్ మలినేని వేణు నాయుడు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అల్లాభక్షు, టీడీపీ నాయకులు వాకా వెంకటేశ్వర్లు, నెట్టెం చిరంజీవి నాయుడు, రఘురామయ్య, తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణాల చెరువులో చేప పిల్లల విడుదల**

నెల్లూరు స్వర్ణాల చెరువులో మీనోత్సవం కార్యక్రమంలో భాగంగా 8లక్షల చేప పిల్లలను స్వర్ణాల చెరువులో విడుదల చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయ లక్ష్మి, డివిజన్ ఇంఛార్జి పాలూరు నాగేశ్వర రావు, టీడీపీ నాయకులు బాబ్జి, ఉచ్చురు సురేష్, ఈశ్వర్, కొండిశెట్టి సతీష్, తంజావూరు వేణు, వీరాచారి, కమలాకర్, రామకృష్ణ, కందుకూరు వెంకటేశ్వర్లు, అద్దంకి కృష్ణ, శ్రీనివాసులు, శేఖర్, రాపూరు విజయ లక్ష్మి, స్వప్న, గౌసియ, గఫ్ఫార్, మస్తానయ్య, సుధాకర్, బాలాజీ, శివ, మధు యాదవ్, ఫిరోజ్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధితో భరోసా

**- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



గిద్దలూరు (చైతన్యరథం): ఆనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న గిద్దలూరు నియోజకవర్గంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందించే అవకాశ రావడ హర్షణీయమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో చికిత్సకు ఇబ్బంది పడుతున్న 77 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 77,46,864-00 లక్షల రూపాయలు మంజూరు చేయించి గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం ఎస్ఎస్ ప్లాజాలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని, నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 135 మందికి రూ. 1,69,04,941 లు మంజూరు చేసి చెక్కులు అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, బండ్లమూడి ఆంజనేయులు, తోట శ్రీనివాసులు, సొరెడ్డి మోహన్ రెడ్డి, కటికే యోగనంద్, బోనేని వెంకటేశ్వర్లు మరియు మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# బీసీ బాలికల హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఎమ్మెల్యే ఆరా**
**- వసతి భవనంలో తరగతి గదులు, వంటశాల పరిశీలన**
**- నాణ్యమైన విద్య, ఆహారం అందించాలి.**
**- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల**






గిద్దలూరు, (చైతన్యరథం) : గిద్దలూరు పట్టణంలోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థినిలతో మాట్లాడి వసతి గృహంలో కల్పిస్తున్న వసతులను గురించి, విద్య విషయంలో బోధన ఏ విధంగా బోధిస్తున్నారని, ప్రతి రోజు వసతి గృహంలో వడ్డిస్తున్న భోజనం మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు.

అనంతరం వంటశాలలోని వంటకాలను పరిశీలించారు. తరగతి గదుల్లో కాంతి తక్కువగా ఉందని, ట్యూబ్ లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భవనంలో పెచ్చులు ఊడుతున్న గోడలను పరిశీలించి వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశాలిచ్చారు.. విద్యార్థులకు నాణ్యమైన విద్యా, నాణ్యమైన ఆహారం అందించటంలో రాజీ పడే ప్రశక్తే లేదన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన విద్య అందించే విషయంలో దృష్టి పెట్టిందని, రానున్న కాలంలో వసతి గృహాల రూపురేఖలు మారుస్తామని అన్నారు. చివరిగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

### హైవేకు దగ్గరగా ఎంఐజీ లేఔట్స్

# పదిరోజుల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించండి

**- రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశం**
**- కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నుడా చైర్మన్ కోటంరెడ్డి**
**- నివాసయోగ్యమైన స్థలాలపై దృష్టి పెట్టాలి**



నెల్లూరు, (చైతన్యరథం) : ఎంఐజీ లేవుట్స్ కోసం జాతీయరహదారి సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలు, తహాశీల్దార్లను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హాజరయ్యారు. నుడా పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎంఐజీ లేవుట్స్‌కు ప్రభుత్వ స్థలాలను గుర్తించి వారంరోజుల్లో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు త్వరితగతిన స్థలాలను గుర్తించాలన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో నుడా విస్తరించి ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎంఐజీ లేవుట్స్ వేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. డివిజన్ల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఐదు ఎకరాలపైబడిన స్థలాలను గుర్తించి.. తనకు నివేదిక ఇవ్వాలన్నారు.. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసినప్పటికే నుడా ఖజానా ఖాళీగా ఉందన్నారు. నుడా తరపున అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 15 కోట్లు, వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో నుడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. నుడా తరపున ఎంఐజీ లేవుట్స్ ఏర్పాటు చేసి అందులో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించినట్లు కోటంరెడ్డి తెలిపారు.. తన అభ్యర్థన మేరకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలకు కలెక్టర్ ఆనంద్ ఆదేశాలిచ్చారన్నారు. మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నుడాను అభివృద్ధి చేసుకుందామన్నారు. నుడా పరిధిలో ఇంకా అనధికార లేవుట్స్ చాలా ఉన్నాయని వాటిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారని కోటంరెడ్డి తెలిపారు. జిల్లాలో ఉండే అనధికార లేవుట్స్‌ను ఇప్పటికే గుర్తించామన్నారు. వాటిని ఖచ్చితంగా తొలగిస్తామన్నారు. మరిన్ని లేవుట్స్ కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి లేవుట్స్ వేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం కలెక్టర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, జేసీ కార్తీక్, నెల్లూరు ఆర్డీవో, తహాశీల్దార్‌లతో పాటు నుడా అధికారులు నుడా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో మినీ స్టేడియం పనులు ప్రారంభం

**దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి**



అమరావతి, (చైతన్యరథం) : దర్శి పట్టణం, అద్దంకి రోడ్, ఎనెస్పీ కాలనీ ప్రాంగణంలోని ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న మినీ స్టేడియం ప్రాంతాన్ని మంగళవారం సాయంత్రం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో స్టేడియం పనులు ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో మినీ స్టేడియానికి స్థలాన్ని కేటాయించినప్పటికీ వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిన మినీ స్టేడీయాన్ని తిరిగి కూటమి ప్రభుత్వంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరామని తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపాలని అందుకు అవసరమైన బడ్జెట్‌ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. మంత్రి ఇచ్చిన హామీ అమలులో భాగంగా మంగళవారం అధికారులు స్టేడియం ప్రాంతాన్ని పరిశీలించారు. జిల్లా క్రీడాధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్‌లు స్టేడియం ప్రాంతాన్ని పరిశీలించి గతంలో జరిగిన పనులు తిరిగి జరగాల్సిన పనులుకు అవసరమైన అంచనాలపై సమీక్షించారు. గతంలో రెండు కోట్ల రూపాయల అంచనాలతో పనులు ప్రారంభించగా పూర్తయిన పనులను వదిలేసి మిగిలిన పనులకు మరో రెండున్నర కోట్ల వరకు అవసరం అవుతాయని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు వేసినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ కేటాయించిన స్థలాన్ని స్టేడియంకు ఉపయోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. త్వరలో దర్శి ప్రజల ఆశలకు అనుగుణంగా క్రీడాకారులకు స్టేడియం అందుబాటులోకి వస్తుందని ఆమె ప్రకటించారు. కూటమి ప్రభుత్వంలో దర్శి పట్టణం గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులను ఒక్కొక్కటి పూర్తి చేయడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఇందులో భాగంగానే ఈ స్టేడియం పనులు త్వరలో పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా క్రీడాశాఖాధికారులు డీఎస్‌డీవో రాజేశ్వరి, విజయవాడ నుండి శాప్ డీఈ శ్రీహరి, మేనేజర్ అనిల్ , దర్శి మండల రెవిన్యూ డీటీ, సిబ్బంది, దర్శి మున్సిపల్ శాఖా అధికారులు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు పాల్గొన్నారు.







# రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

◆అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం

◆ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

మడకశిర (చైతన్యరథం): ఇరిగేషన్ శాఖ నుండి రైతులు, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. మడకశిర పట్టణం, ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు , చెరువు సంఘం అధ్యక్షులతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎం.ఎస్.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులు, ప్రజలకు అవసరమైన తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించే పలు అంశాలపై చర్చించారు. రానున్న వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

**ఇండియన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీని పరిశీలించిన ఎమ్మెల్యే**

మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని, చీపులేటి ప్రాంతంలోని ఇండియన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. ఇండియన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో వస్త్రాలు తయారయ్యే విధానాన్ని యజమానులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేసే స్టాఫ్, నిర్వాహకులు, డిజైనర్లతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి ముచ్చటించి డిజైన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జామియా మసీదులో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు**

మడకశిర పట్టణంలో నూతనంగా ప్రారంభించిన జామియా మసీదును మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సందర్శించారు. జామియా మసీదులో ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ముస్తఫా, మహబూబ్ బాషా, సక్లైన్, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బాధ్యత తెలిసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు**

మడకశిర పట్టణ సమీపంలో ఓ ఆటోలో పరిమితికి మించి కాలేజీ విద్యార్థులు వెళ్ళడాన్ని గమనించిన మడకశిర శాసనసభ్యుడు ఎం.ఎస్.రాజు చలించిపోయారు. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేయడం మంచిది కాదని విద్యార్థులకు తెలిపారు. ఆటో డ్రైవర్‌కు కూడా విద్యార్థులను తీసుకెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. ప్రాణాలు చాలా విలువైనవని, అజాగ్రత్తతో వ్యవహరించడం తప్పు అని తెలియజేశారు. విద్యార్థులను తన వాహన శ్రేణిలోని కారులో వారి ఇళ్లకు తీసుకెళ్లి నియోజకవర్గ ప్రజలపట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ప్రయాణం ప్రమాదకర స్థితిలో లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమను కారులో ఇళ్లకు తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యుదాఘాతంతో తల్లీ కొడుకు మృతి బాధాకరం

◆మృతుల కుటుంబానికి అండగా ఉంటాం

◆కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): కడప జిల్లా బి.కొండూరు మండలం గుంతపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో తల్లీ కుమారుడు దుర్మరణం పాలవ్వడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పొలం పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై తల్లీ కుమారుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి అండగా ఉంటామని, తక్షణ సాయమందించాలని విద్యుత్ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి పరామర్శ**



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. విద్యుత్ షాక్‌తో చెందడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ విషయంపై



విద్యుత్ అధికారులతో కూడా ఫోన్‌లో మాట్లాడి పరిహారం చెల్లించాలని కోరారు.

**మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ విజయమ్మ**

బద్వేల్: బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరు మండలంలో విద్యుత్ ఘాతంతో తల్లి, కుమారుడు మృతి చెందిన సంఘటన పట్ల బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు తల్లి, కుమారుడు చనిపోవడం తీవ్రంగా కలచివేసిందని విద్యుత్ పట్ల రైతులు తగిన జాగ్రత్త వహించాలి అని పేర్కొన్నారు. కరెంట్ షాక్‌తో మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కును ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారిచే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారితో మాట్లాడి కూటమి ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి న్యాయం చేకూరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గోడి రమణారెడ్డి, తిప్పలూరు రామ్మోహన్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, కళాశాల ఏవో మన్యం సుధాకర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాట్సాప్ గవర్నెన్స్‌లో ఇంటర్ హాల్ టికెట్లు

◆హర్షం వ్యక్తం చేసిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్

మైదుకూరు (చైతన్యరథం): మైదుకూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిభార్గవ్‌తో కలిసి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్ వాట్సాప్‌లో డౌన్లోడ్ చేయించి అవగాహన కల్పించారు. అనంతరం వాట్సాప్ గవర్నెన్స్‌పై విద్యార్థుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒక్క నిమిషంలో డౌన్లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినందుకు విద్యార్థిలోకం సంతోషాన్ని వ్యక్తం చేస్తోందన్నారు. గతంలో ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కళాశాలలో హాల్ టికెట్లు ఆపేయడం వంటి సంఘటనలు చూసామని, ఇప్పుడు స్వేచ్ఛయుతంగా ఎవరి హాల్ టికెట్ వారి సెల్‌ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వాన మరిన్ని సంక్షేమ పథకాలు సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

# పులివెందులలో వైసీపీ అధినేత జగన్ రెడ్డికి షాక్

◆వైసీపీ కౌన్సిలర్ సాహిదతో సహా 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

పులివెందుల (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి షాక్ తగిలింది. సొంత నియోజకవర్గంలోని పులివెందులలో రోజు రోజుకు వైసీపీ శ్రేణులు సైకిల్ ఎక్కుతున్నాయి. మంగళవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి సమక్షంలో మున్సిపాలిటీలో 30 వార్డుకు చెందిన వైసీపీ కౌన్సిలర్ షాహీదతో సహా 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మున్సిపాలిటీలో వైసీపీకి తొలి దెబ్బ తగిలింది. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి 30వ వార్డు కౌన్సిలర్ షాహీద, ఆమె భర్త మాజీ కౌన్సిలర్ సిద్దయ్యతో పాటు మరో ఇరవై



కుటుంబాలకు చెందిన వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వంలో బీసీలకు సరియైన న్యాయం జరగలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు సబ్సిడీ రుణాలు ఇస్తున్నారని కూటమి ప్రభుత్వం ద్వారా బీసీలకు జరుగుతున్న లబ్దిని చూసే తూగుట్ల సమక్షంలో తమ వర్గం అయిన ఇరవై కుటుంబాలు పార్టీలో చేరామని 30వ వార్డు కౌన్సిలర్ షాహీద, ఆమె భర్త సిద్దయ్ర తెలిపారు.

అనంతరం తూగుట్ల మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో బీసీలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినా ఆరు నెల్లలోనే సబ్సిడీపై బీసీలకు రుణాలు మంజూరు చేసిందన్నారు. బీసీల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చేరికలు అనేవి నిరంతర ప్రక్రియని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చైతన్యరథం

# సరికొత్తగా మన తొలి హైడ్రోజన్ రైలు

### ◆రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ: భారతీయ రైల్వే తాజాగా హైడ్రోజన్ రైళ్లపై దృష్టిసారించింది. తొలిసారిగా హైడ్రోజన్ రైలును తీసుకురాబోతున్నది. ఈ రైలు ప్రత్యేకతలను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హైడ్రోజన్ రైళ్ల ఇంజిన్లు 500 నుంచి 600 హార్స్‌పవర్ శక్తిని ఉత్పత్తి చేస్తుండగా.. భారత రైల్వేల హైడ్రోజన్ రైలు మాత్రం 1200 హార్స్‌పవర్ వరకు శక్తిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంది. అంతేకాకుండా ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత పొడవుగా ఉంటుందని రైల్వే మంత్రి మంగళవారం రాజ్యసభలో ప్రకటించారు. రైలు పొడవుతో పాటు సాంకేతికంగా బాగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

భారత్ మొట్టమొదటి హైడ్రోజన్ రైలును పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ రేక్‌లపై హైడ్రోజన్ ఇంధన కణాల రెట్రోఫిట్మెంట్ ద్వారా ఈ రైలును తయారుచేస్తున్నారు. హైడ్రోజన్ రైలు ప్రస్తుత పరిస్థితిపై ఎంపీ అజిత్ కుమార్ భూయాన్ అడిగిన ప్రశ్నకు ఆయన రైల్వే మంత్రి సమాధానం




ఇచ్చారు. రైలుతో పాటు హైడ్రోజన్‌ను తిరిగి నింపేందుకు ఇంటిగ్రేటెడ్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, పంపిణీ సౌకర్యాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అవసరమైన ఆమోదం కోసం పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థను అభ్యర్థించినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న కీలక చొరవ అని అన్నారు.

ఇదిలావుండగా ఇప్పటివరకు కేవలం నాలుగు దేశాలు మాత్రమే హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించాయి. ఈ జాబితాలో జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనా ఉన్నాయి. హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేస్తున్న ఐదో దేశంగా భారత్ నిలువనుంది. అయితే, ఆ దేశాలన్నింటిని భారత్ అధిగమించబోతున్నది. ప్రస్తుతం ఆయా దేశాల్లో ఉన్న హైడ్రోజన్ రైలు ఇంజిన్లు గరిష్ఠంగా 500 నుంచి 600 వరకు హార్స్‌పవర్ మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. భారతీయ రైల్వే తీసుకురాబోతున్న హైడ్రోజన్ రైలు 1200 వరకు హార్స్ పవర్ శక్తిని ఉత్పత్తి చేయనుంది. ప్రస్తుతం ఉన్న వాటి కంటే రెట్టింపు శక్తిని ఉత్పత్తి చేస్తాయి.

ప్రస్తుతం హైడ్రోజన్ రైలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతోంది. త్వరలోనే ట్రయల్ ఆపరేషన్‌కు తీసుకురానున్నది. హైడ్రోజన్ అనేది పూర్తిగా కాలుష్య రహితం. రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించింది. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జింద్, సోనెపట్ సెక్షన్‌లోని 89 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్ రన్ నిర్వహిస్తారు.

# ప్రపంచ వృద్ధి రేటులో భారత్ కీలకం

### ◆21వ శతాబ్దం భారత్‌దే
### ◆ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ
### ◆భారత్ ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన మోదీ



భారత్ తన సొంత వృద్ధినే కాకుండా ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మంగళవారం భారత్ ఇంధన వార్షికోత్సవాలను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. “21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారు. భారత్ తన సొంత వృద్ధినే కాకుండా ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోంది. మన ఇంధన రంగం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తోంది. వనరులు, మేధోసంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉన్నాయి. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండింతలు చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా నిలిచాం. మన శిలాజేతర ఇంధన శక్తి మూడు రెట్లు పెరిగింది. పారిస్ జీ20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న మొదటి దేశం భారత్, రానున్న రెండు దశాబ్దాలు భారతదేశానికి అత్యంత కీలకం. మరో ఐదేళ్లలో ముఖ్యమైన మైలురాళ్లను దాటబోతున్నాం. 2030 నాటికి నికర జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. అంతేకాక ఏటా 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం’ అని ఆయన పేర్కొన్నారు.

# సమస్యలను అణచిపెట్టుకోవద్దు.. బయటకు చెప్పండి

### ◆‘పరీక్షా పే చర్చ’లో విద్యార్థులకు నటి దీపికా పదుకొణె ఉద్బోధ

స్కూలు డేస్‌లో తానూ అల్లరి పిల్లనేనని బాలీవుడ్ ప్రముఖ నటి దీపికా పదుకొణె అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏటా నిర్వహించే ‘పరీక్షా పే చర్చ’లో ఈసారి పలువురి ప్రముఖులకు కూడా అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా నటి దీపిక పాల్గొని మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు పలు సలహాలిచ్చారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోను తాజాగా ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నారు.



“చిన్నప్పుడు స్కూల్లో నేనూ సోఫాలు, టేబుల్స్, కుర్చీలు ఎక్కి అల్లరి చేసేదాన్ని. చదువుకునే రోజుల్లో చాలా ఒత్తిడి ఉంటుందని దీపిక చెప్పారు. ఎన్నో భయాలు కూడా ఉంటాయని వివరించారు. ఆ భయాలన్నింటినీ అధిగమించి ముందుకు సాగాలన్నారు. ఉదాహరణకు నాకు లెక్కలంటే చాలా భయం. ఇప్పటికీ అందులో నేను వీక్‌గానే ఉంటా. అయితే, ఆ భయాన్ని అధిగమించాలి. ప్రధాని మోదీ రాసిన ‘ఎగ్జామ్ వారియర్స్’ పుస్తకంలో వివరించినట్లుగా.. సమస్యను లోలోపల అణచి పెట్టుకోకుండా.. బయటకు చెప్పాలి. మీ తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, టీచర్లతో పంచుకోవాలి. జర్నల్ లేదా డైరీ రాయడం అలవాటు చేసుకోవాలి. మిమ్మల్ని మీరు వ్యక్తపర్చుకోవడం కోసం అది గొప్ప మార్గం” అని దీపిక వివరించారు.

తాను కూడా ఒక దశలో కుంగుబాటు సమస్యను ఎదుర్కొన్నట్లు తెలిపారు. దీపిక ఎపిసోడ్‌కు సంబంధించి తాజాగా ట్రైలర్ మాత్రమే పంచుకున్నారు. పూర్తి వీడియోను బుధవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

# నేడే మాఘ పూర్ణిమ రాజ స్నానం

### ◆ప్రత్యేక ఏర్పాట్లపై సీఎం యోగి సమీక్ష

ప్రయాగ్‌రాజ్: ప్రపంచంలో అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో బుధవారం మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ ఐదో అమృతస్నానం కోసం భక్తుల దేశ విదేశాల నుంచి త్రివేణి సంగమానికి తరలి వెళ్తున్నారు. ఈ కారణంగా ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కల రెండు రోజుల ముందు నుంచే వేల కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్ స్తంభించడంతో ఎటూ వెళ్లలేక ప్రయాణీకులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అమృత స్నానం మరీ ప్రత్యేకం కావడంతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయమై సీఎం యోగి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



#### షటిల్ బస్సుల సంఖ్య పెంపు

భక్తులు పార్కింగ్ స్థలం నుంచి జాతర ప్రాంతానికి సులభంగా చేరుకునేలా షటిల్ బస్సుల సంఖ్యను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. జాతర ప్రాంతంలో జనసమూహ ఒత్తిడిని నియంత్రించడానికి ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రయాగ్‌రాజ్, దాని పరిసర జిల్లాల్లో వాహనాలు కిలోమీటర్ల పొడవున నిలిచిపోకుండా ట్రాఫిక్ వ్యవస్థను మెరుగ్గా నిర్వహించాలని ముఖ్యమంత్రి యోగి అధికారులను ఆదేశించారు. ప్రయాగ్‌రాజ్ సరిహద్దులో నిర్మించిన పార్కింగ్ స్థలాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని.. ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వాహనాలు జాతర ప్రాంగణంలోకి ప్రవేశించ కూడదని సూచించారు. పిల్లలు, వృద్ధులు, మహిళలను జాగ్రత్తగా చూసుకోవాలని కూడా యోగి అధికారులను కోరారు.

#### కొనసాగుతున్న భక్తుల రద్దీ

మహా కుంభమేళాలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. అధిక సంఖ్యలో భక్తుల రాకతో కుంభమేళా ప్రాంతం కిక్కిరిసిపోతోంది. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 43 కోట్ల మందికిపైగా భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు వెల్లడించారు.

### మహా కుంభమేళాకు వెళ్లి వస్తుండగా జబల్పూర్‌లో

# రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం

### ◆మృతులందరూ హైదరాబాద్ వాసులు

జబల్పూర్: మహా కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న యాత్రికుల బస్సు మంగళవారం ఉదయం మధ్యప్రదేశ్‌లో బల్పూర్ జిల్లాలోని జాతీయ రహదారిపై ఓ ట్రక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

జిల్లా కేంద్రానికి 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న శిరోహి పట్టణ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మృతులు హైదరాబాద్ నాచారానికి చెందిన వారిగా గుర్తించారు. నాచారం నుంచి సుమారు 14 మంది ప్రయాణికులు మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాల అనంతరం మంగళవారం ఉదయం తిరుగు పయణమయ్యారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ జబల్‌పూర్ శిరోహి ప్రాంతంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న



బస్సు.. సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న ట్రక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు నాచారం రాఘవేంద్ర నగర్‌కు చెందిన నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్‌గా గుర్తించారు.

ఇదిలావుండగా మినీ బస్సు ఏపీ రిజిస్ట్రేషన్‌తో ఉండటంతో ప్రమాదం అనంతరం వీరంతా ఏపీకి చెందిన వారిగా పోలీసులు భావించారు. అయితే ఘటనాస్థలిలో దొరికిన యాత్రికుల వివరాల ఆధారంగా వీరంతా నాచారం వాసులుగా తేల్చారు.

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జబల్పూర్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ట్రక్ రాంగ్ సైడ్ నుంచి హైవేపై వెళ్తుండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

# ఏఐతో అనూహ్యమార్పులు!

## ఉద్యోగాలు పోతాయనడం సరికాదు: నరేంద్ర మోదీ



కృత్రిమ మేధ (ఏఐ) విషయంలో దేశాలన్నీ ఐక్యంగా ముందుకెళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఏఐ పరిజ్ఞానంతో వచ్చే మార్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ఆయన.. పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగించారు

**ఉద్యోగాలు పోతాయన్నది వదంతే..**

"ఏఐ వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయి. సాంకేతికత మానవ జాతికి ఉపయోగకరంగా ఉండాలంటే అది స్థానికంగా నెలకొన్న వ్యవస్థల్లోకి పాతుకొని పోవాలి. అందుబాటు ధరలో 140 కోట్లమంది ప్రజల కోసం భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విజయవంతంగా నిర్మించింది. ప్రస్తుతం ఏఐతో ఉద్యోగాలు పోతాయనే వదంతులు ప్రచారంలో ఉన్నాయి. చరిత్ర చూస్తే.. పని ఎప్పుడూ ఉంటుంది. అయితే పనిచేసే పద్ధతిలో మార్పులు వస్తుంటాయి. కొత్తరకం ఉద్యోగాల సృష్టి జరుగుతోంది. వాటిని అందిపుచ్చుకోవడానికి స్కిల్లింగ్ రీస్కిల్లింగ్ అవసరం. ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నతావకాశాలుంటాయి" అని మోదీ అన్నారు. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందుకెళ్తోందని తెలిపారు.

"సుపరిపాలన అంటే ప్రత్యర్థులను ఎదుర్కోవడం, ప్రమాదాలు రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు. ఆవిష్కరణలు ప్రోత్సహించాలి. వాటిని ప్రపంచ ప్రయోజనాల కోసం అమలు చేయాలి" అని హితవు పలికారు. సాంకేతికతను అందరికీ అందుబాటులో ఉంచేలా, ప్రజలు కేంద్రంగా అప్లికేషన్లు రూపొందించాలని పిలుపునిచ్చారు. అలాగే సైబర్ సెక్యూరిటీ, డీప్‌సీక్ తప్పుడు సమాచారం గురించిన ఆందోళనలను పరిష్కరించాలన్నారు.

"ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాలను మెరుగుపర్చడం ద్వారా కోట్లమంది జీవితాలను మార్చడంలో ఏఐ సహాయపడుతుంది. ఇదంతా జరగాలంటే. వనరులు, ప్రతిభ ఉన్న సమాజం కలిసి పనిచేయాలి. పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ సిస్టంలను అభివృద్ధి చేయాలి. పక్షపాతం లేకుండా నాణ్యమైన డేటా సెట్టింగ్ ఉండాలి" అన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలకు ఎలాంటి ఆంక్షలు లేని ఏఐ అందుబాటులో ఉండాలని సూచించారు.

ఇదిలాఉండగా.. ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించడం ఇది ఆరోసారి. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి అమెరికాకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోదీ.. ఈసందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# డిపోర్టేషన్ సక్సెస్ కాదు: పోప్



అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు అమెరికా భారీ బహిష్కరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. అక్రమంగా ఉన్నారనే కారణంతో వారిని బలవంతంగా పంపించి వేయడమనేది వారి గౌరవాన్ని తగ్గించినట్టే అవుతుందన్నారు. అమెరికా బిషప్‌కు లేఖ రాసిన పోప్.. వలసదారుల అణచివేతకు ట్రంప్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొన్నారు. నేరస్థుల నుంచి తమ ప్రజలను రక్షించుకునే హక్కు ఆయా దేశాలకు ఉందని పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. అయితే, తీవ్ర పేదరికం, హింస, అభద్రత, దాడులు, వాతావరణ విపత్తుల కారణంగా సరిహద్దులు దాటి వచ్చేవారిని మాత్రం స్వాగతించాలని, వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం తమ సామర్థ్యాల మేరకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అయితే, అమెరికాలో కొనసాగుతున్న ఆపరేషన్‌పై తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు చెప్పిన పోప్... అది సరైన ఫలితం ఇవ్వదన్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు 8వేల మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు వైట్ హౌస్ వెల్లడించింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా.. మరికొందరు జైళ్లలో, ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది.

# గొప్ప విజయం సాధించారు

## అమెరికా ఉపాధ్యక్షుడికి మోదీ కితాబు



అమెరికా ఎన్నికల్లో గొప్ప విజయం సాధించారంటూ జేడీవాన్స్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఏఐ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని ఫ్రాన్స్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్, యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో సంభాషించారు. ఆ సందర్భంగా వాన్స్‌కు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ నిన్న రాత్రి ఫ్రాన్స్‌కు చేరుకున్నారు. దీనిపై మేక్రాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'పారిస్కు స్వాగతం మై ఫ్రెండ్' అని మోదీని డిన్నర్‌కు ఆహ్వానిస్తోన్న వీడియోను షేర్ చేశారు. ఈసందర్భంగా ఏఐ సమ్మిట్లో పాల్గొనడానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ప్రధాని ముచ్చటించారు. ఆయనకు అభినందనలు తెలిపారు. ఇక ప్రధాని పారిస్‌లో దిగగానే ఇండియన్ కమ్యూనిటీ ఘనస్వాగతం పలికింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, అభివాదం చేశారు. దీనిపై స్పందించిన మోదీ.. "గుర్తుండిపోయే స్వాగతం. ఇక్కడ గొప్ప విజయాలు సాధిస్తోన్న ఈ కమ్యూనిటీ పట్ల గర్వంగా ఉంది" అని పోస్టు పెట్టారు.

# వణుకుతున్న గాజ

## మహిళలపై ఇజ్రాయెల్ కాల్పులు



గాజాలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో.. వెస్ట్‌బ్యాంకులో పాలస్తీనా మిలిటెంట్ లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం ఆపరేషన్ చేపట్టింది. హమాస్ కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఈ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్టు పేర్కొంది. ఈ క్రమంలో వెస్ట్‌బ్యాంకులో ఎనిమిది నెలల గర్భిణి ఐడీఎఫ్ బలగాల కాల్పుల్లో చనిపోవడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఉత్తర వెస్ట్‌బ్యాంకులోని తుల్కరమ్ నగరానికి సమీపంలో నూర్ షామ్స్ శరణార్థి కేంద్రం ఉంది. దీనిపై ఇజ్రాయెల్ సైనిక దళాలు ఇటీవల దాడి చేశాయి. ఈ ఘటనలో సోండొస్ జమాల్ అనే ఎనిమిది నెలల గర్భిణి (23) ప్రాణాలు కోల్పోయింది. కడుపులో ఉన్న శిశువును కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనలో ఆమె భర్త కూడా తీవ్రంగా గాయపడినట్టు పాలస్తీనా ఆరోగ్యశాఖ వెల్లడించింది.

దీనిపై పాలస్తీనీయన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. వెస్ట్‌బ్యాంకులోనూ యుద్ధం తరహాలో ఇజ్రాయెల్ సైన్యం వ్యూహాలు అమలు చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఐడీఎఫ్ తీరుపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఇజ్రాయెల్ సైన్యం.. గర్భిణిపై కాల్పుల ఘటనపై నేర విచారణకు ఆదేశించినట్లు ప్రకటించింది.

**మరో యువతి మృతి..**

అదే ప్రాంతంలో 21ఏళ్ల యువతి కూడా ఇజ్రాయెల్ సైన్యం చేతిలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె ఇంటి ముందు సైన్యం అమర్చిన బాంబు పేలడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే, దీనిపైనా ఇజ్రాయెల్ ఆర్మీ స్పందించింది. ఆ యువతి ఇంట్లో ఓ వాంటెడ్ టెర్రరిస్ట్ ఉన్నాడని, అందుకే తలుపులు పేల్చి వేసినట్లు తెలిపింది. తాము ఎంత వారించినా ఆ యువతి అక్కడ నుంచి కదల్లేదని సైన్యం పేర్కొంది. అయితే, ఆపరేషన్‌లో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఓ ప్రకటనలో తెలిపింది. గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి వేలాదిమంది మృత్యువాతపడ్డారు. అటు వెస్ట్‌బ్యాంకు, తూర్పు జెరూసలెంలో 905మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇజ్రాయెల్ సైన్యం దాడుల్లో అనేక మంది మిలిటెంట్లు హతమైనప్పటికీ.. ఇటీవల సామాన్యుల మరణాలు పెరుగుతుండటంపై వెస్ట్‌బ్యాంకులో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఉగ్ర ముప్పులో సింగపూర్?

## మానసికంగా సిద్ధంగా ఉండాలన్న మంత్రి షణ్ముగం

సింగపూర్లో తీవ్రవాద భావజాలం కలిగిన వ్యక్తుల సంఖ్య పెరుగుతున్నట్లు అక్కడి ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఉగ్రదాడుల ముప్పు ఉందని, ఇందుకు సింగపూర్ పౌరులు మానసికంగా సిద్ధంగా ఉండాలని హోంమంత్రి కె షణ్ముగం హెచ్చరించారు. తీవ్రవాద ప్రణాళికలకు సంబంధించి యువకుడు సహా ఓ మహిళ, మరో క్లీనర్‌పై జాతీయ భద్రత చట్టం కింద కేసులు నమోదైనవేళ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

పోర్ట్ కేనింగ్ సమీపంలోని సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ పరిధిలో తమిళ మూలాలున్న హిందువులు నిర్వహిస్తున్న తైపూసం 2025 కార్యక్రమంలో మంత్రి షణ్ముగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. తీవ్రవాద భావజాలమున్న మరో యువకుడిని తాజాగా అదుపులోకి తీసుకున్నామన్నారు.

సింగపూర్‌కు చెందిన ఈ 18 ఏళ్ల విద్యార్థి.. ఆన్‌లైన్ గేమ్‌లో ఉగ్రవాది పాత్ర పోషించాడని, కొన్ని వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. 2019లో న్యూజిల్యాండ్‌లో రెండు మందిరాల్లో దాడులకు పాల్పడిన బ్రెంటెన్ టారెంట్‌ను ఇతడు అనుసరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. సింగపూర్‌లో కొన్ని వర్గాలపై దాడులకు ఇతడు ప్రణాళిక రచించినట్లు సమాచారం. ఈ యువకుడితోపాటు ఉగ్ర సంస్థలకు సాయం చేస్తున్న ఓ మహిళ, మరో డ్రైవర్ నిర్బంధం కోసం ఆదేశాలు ఇచ్చామని మంత్రి షణ్ముగం పేర్కొన్నారు. ఇటువంటి ముప్పులను ఎదుర్కోవడంలో అంతర్గత భద్రతా శాఖ క్రియాశీలంగా ఉందన్నారు. దేశంలో తీవ్రవాద భావజాలం పెరుగుతున్న విషయాన్ని సింగపూర్ పౌరులు గుర్తించాలన్నారు.






# మరో అరుదైన రికార్డుకు చేరువలో రోహిత్

టీమిండియా - ఇంగ్లాండ్ మధ్య మూడో వన్డే కోసం రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్ లో గెలిచి క్లీన్ స్వీప్ చేయాలని భారత్ పట్టుదలతో ఉండగా.. గెలిచి పరువు కాపాడుకోవాలని ఇంగ్లాండ్ ఆశిస్తోంది. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మను ఓ భారీ రికార్డు ఊరిస్తోంది.

అదేంటంటే వన్డేల్లో.. రోహిత్ శర్మ మరో 13 పరుగులు సాధిస్తే ఈ ఫార్మాట్ లో అత్యంత వేగంగా 11 వేల పరుగులు చేసిన రెండో ప్లేయర్ గా రికార్డుకెక్కుతాడు. దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండుల్కర్ (276 ఇన్నింగ్స్‌లో), సౌరభ్ గంగూలీ (288 ఇన్నింగ్స్‌లో), జాక్వెస్ కలిస్ (293 ఇన్నింగ్స్‌లో), రికీ పాంటింగ్ (286 ఇన్నింగ్స్‌లో) కన్నా వేగంగా 11 వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ఘనత సాధిస్తాడు.

ఇప్పటికే ఈ వన్డేల్లో అత్యంత వేగంగా 11 వేల పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ తొలి స్థానంలో ఉన్నాడు. 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్క్‌ను టచ్ చేశాడు. రోహిత్ 259 ఇన్నింగ్స్‌ల్లో ఇప్పటివరకు 10,987 పరుగులు సాధించాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరగబోయే మూడో వన్డేలో హిట్ మ్యాన్ దానిని ఈజీగానే సాధించొచ్చు. పైగా ఇప్పటికే రెండో వన్డే తో సెంచరీ బాది అతడు ఫామ్ లోకి వచ్చాడు.

ఈ మూడో వన్డేలో రోహిత్ మరో శతకం బాదితే.. భారత తరఫున అంతర్జాతీయ మ్యాచుల్లో 50 సెంచరీలు చేసిన మూడో క్రికెటర్ గా నిలుస్తాడు. వన్డేల్లో రోహిత్ కు ప్రస్తుతం 32వ శతకాలు బాదగా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 49 సెంచరీలు చేశాడు. ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ (100), విరాట్ కోహ్లీ (81).. అంర్జాతీయ క్రికెట్ లో 50కు పైగా శతకాలు చేశారు.

**వన్డేల్లో అత్యంత వేగంగా 11,000 పరుగులు చేసిన ఆటగాళ్లు**

- *విరాట్ కోహ్లీ (భారత్) - 222 ఇన్నింగ్స్‌ల్లో*
- *సచిన్ టెండూల్కర్ (భారత్) - 276 ఇన్నింగ్స్‌ల్లో*
- *రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా) - 286 ఇన్నింగ్స్‌ల్లో*
- *సౌరభ్ గంగూలీ (భారత్) - 288 ఇన్నింగ్స్‌ల్లో*
- *జాక్వెస్ కలిస్ (దక్షిణాఫ్రికా) - 293 ఇన్నింగ్స్‌ల్లో*
- *కుమార సంగక్కర (శ్రీలంక) - 318 ఇన్నింగ్స్‌ల్లో*
- *ఇంజామామ్ ఉల్ హక్ (పాకిస్థాన్) - 324ఇన్నింగ్స్*
- *సనత్ జయసూర్య (శ్రీలంక) -354 ఇన్నింగ్స్‌ల్లో*
- *మహేల జయవర్ధనె (శ్రీలంక) - 368 ఇన్నింగ్స్‌ల్లో*

# రసవత్తరంగా ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్

- ఉమ్మడి ఏపీపై తమిళనాడు అనూహ్య విజయం
- కేరళపై కర్ణాటక ఘన విజయం
- పోటాపోటీగా పరుగులు చేస్తున్న యువ క్రీడాకారులు
- ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించిన అధికారులు
- నేటి మ్యాచ్‌లు: కేరళ-తమిళనాడు, ఉమ్మడి ఏపీ-కర్ణాటక జట్లు

మంగళగిరి : మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ - 2025లో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. మంగళవారం ఉమ్మడి ఏపీ-తమిళనాడు మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఉమ్మడి ఏపీ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఉమ్మడి ఏపి జట్టు బ్యాట్స్ మెన్ యష్ కొటారి 57 బంతుల్లో మూడు సిక్స్ లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. రాహుల్ బుద్ధి 1 వికెట్ తీసి 12 పరుగులు ఇచ్చారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. తమిళనాడు జట్టు 18 ఓవర్లు ముగిసే నాటికి నాలుగు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తమిళనాడు జట్టు లక్ష్యం చేరేందుకు చివరి రెండు ఓవర్లలో 12 బంతుల్లో 27 పరుగులు చేయాల్సి రాగా 19వ ఓవర్లో నాలుగు పరుగులు మాత్రమే చేయటంతో చివరి ఆరు బంతుల్లో 23 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఉమ్మడి ఏపి జట్టు గెలుస్తుందనుకున్న తరుణంలో మొదటి రెండు బంతులు బాట్స్ మెన్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా సిక్స్‌లు కొట్టడంతో లక్ష్యం క్రమంగా తగ్గింది. మూడో బంతికి క్యాచ్ అవుట్ కాగా చివరి మూడు బంతుల్లో 11 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్‌కు వచ్చిన విఘ్నేష్ సింగిల్ తీయగా వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్ లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భరద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3 సిక్స్‌లు, 4 ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్‌లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు.

మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్దేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. కేరళ బ్యాట్స్ మెన్స్ సచిన్ 29 పరుగులు, శ్యామ్యూన్ 24 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 4 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా అర్జున్ గౌడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. ఏఎం కిరణ్ 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో కర్ణాటక బ్యాట్స్ మెన్



అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 50 పరుగులు చేయగా అర్జున్ హొయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఎస్ఎస్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 29 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.. కేరళ బౌలర్లలో మణికృష్ణన్ 25 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టగా, మిథున్ 29 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అంతిమంగా కర్ణాటక విజయాన్ని ఆపలేకపోయారు.

ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు అభినందించారు. మెరుగైన ఆటతీరు కనబర్చిన టీమ్ ను ప్రశంసించారు.

నేడు ఉదయం 9 గం.లకు కేరళ-తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఉమ్మడి ఏపి-కర్ణాటక రాష్ట్రాల మధ్య జరగనున్నాయి.

# క్లీన్‌స్వీప్‌పై టీమిండియా గురి!

**- మూడో వన్డేలో ఆ స్టార్ పేసర్ రీ ఎంట్రీ!**

ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో 4-1తో జయభేరి మోగించిన టీమిండియా మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడంపై కన్నేసింది. మొదటి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరు మీదున్న భారత జట్టు మూడో వన్డేలోనూ గెలుపొంది ఈ నెల 19 నుంచి ఆరంభం కానున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగాలని భావిస్తోంది.

అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం టీమిండియా తుది జట్టులో పలు మార్పులు చేసి బెంచ్ బలాన్ని పరీక్షించాలనుకుంటోంది. సిరీస్‌లో ఇప్పటివరకు ఆడని వికెట్ కీపర్ రిషభ్ పంత్, ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి.

తొలివన్డేలో ఆడిన మణికట్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ అహ్మదాబాద్‌లో ఆడే అవకాశాలున్నాయి. వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్ స్థానాన్ని పంత్, షమి ప్లేస్‌ని అర్షదీప్ భర్తీ చేసే ఛాన్స్ ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో రాణించిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాకు విశ్రాంతి ఇచ్చి వారి స్థానంలో కుల్‌దీప్, వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి తీసుకొనే అవకాశం ఉంది. నాగ్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌తో వన్డేల్లోకి అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ మూడో వన్డేలో బెంచ్‌కే పరిమితమయ్యే ఛాన్స్ ఉంది.

కటక్ వన్డేతో స్టార్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. 90 బంతుల్లోనే రోహిత్ 119 పరుగుల చేశాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 11 వేల పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రోహిత్ శర్మ రికార్డు సృష్టిస్తాడు. సచిన్, రికీ పాంటింగ్, సౌరభ్ గంగూలీ, జాక్వెస్ కలిస్ వంటి దిగ్గజాల కంటే వేగంగా 11 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ నిలుస్తాడు. ఈ అరుదైన జాబితాలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్‌ల్లో 10 వేల 987 పరుగులు చేశాడు.

గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న విరాట్ కోహ్లీ కూడా అహ్మదాబాద్ వన్డేతో ఫామ్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయికి కోహ్లీ 89 పరుగుల దూరంలో ఉన్నాడు. మరోవైపు చివరి మ్యాచ్‌లోనైనా నెగ్గి ఛాంపియన్స్ ట్రోఫీకి ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలని ఇంగ్లాండ్ జట్టు భావిస్తోంది.

నరేంద్రమోదీ స్టేడియంలో భారత్ చివరి వన్డే మ్యాచ్ 2023 నవంబర్ 19న ఆడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడోసారి విశ్వవిజేతగా నిలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు మ్యాచ్ ఆరంభం కానుంది.

# జాతీయస్థాయిలో ఏపీ క్రీడాకారిణుల సత్తా

- అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్ విభాగాల్లో పసిడి పతకాలు
- మహిళల 200 మీటర్ల అథ్లెటిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన జ్యోతి యర్రాజీ
- మహిళల ట్రామ్పోలిన్ వ్యక్తిగత విభాగంలో ఎస్.కె.యాసిన్‌కు గోల్డ్ మెడల్
- క్రీడాకారిణులను అభినందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు
- శాప్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ





అమరావతి: ఏపీ క్రీడాకారిణులు ఉత్తరాఖండ్ వేదికగా జరుగుతున్న 38వ జాతీయ క్రీడాపోటీల్లో తమ సత్తాచాటి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను దేశవ్యాప్తంగా ఇనుమడింజేశారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడించారు. ఉత్తరాఖండ్‌లో మంగళవారం జరిగిన అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్ పోటీల్లో ఏపీ క్రీడాకారిణులు పసిడి పతకాలు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహిళల 200 మీటర్ల అథ్లెటిక్స్‌లో విశాఖపట్నానికి చెందిన క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ తన ప్రతిభను కనబరిచి పసిడి పతకం సాధించారు. అలాగే మహిళల ట్రామ్పోలిన్ వ్యక్తిగత విభాగంలో కాకినాడకు చెందిన ఎస్.కె.యాసిన్ అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి పసిడి పతకం సాధించారు. ఈ సందర్భంగా వారిరువురికీ శాప్ ఛైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్రీడాకారిణుల విజయం కేవలం వారికి మాత్రమే కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడంతోపాటు రాష్ట్రంలోని క్రీడాకారిణులు, మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అలాగే శాప్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.




# కూల్‌గా.. సెలెక్టివ్‌గా..



'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన అందాల భామ మృణాల్ ఠాకూర్ ఆ సినిమాతో ప్రేక్షకుల గుండెల్లో ఒదిగిపోయింది. ఒక్క సినిమాతో మృణాల్‌కు వచ్చిన క్రేజ్‌తో ఆమెకు టాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. అయితే, ఆమె వచ్చిన ప్రతి సినిమానూ ఓకే చేయలేదు. దీంతో ఆమె చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే, ఇటీవల ఆమె సినిమాలు చాలా వరకు తగ్గించింది. దీనికి కారణం ఏమిటనేది ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. తనకు ప్రేక్షకులు మంచి ఆదరణ చూపుతున్నారని.. అందుకే ఆమె చేసే పాత్రలు వారికి నచ్చేలా ఉండాలని ఆమె ప్రయత్నిస్తున్నట్టు తెలిపింది. దీని కోసమే వచ్చిన ప్రతి ఆఫర్‌నీ ఓకే చేయకుండా, తనకు నచ్చిన పాత్రలు మాత్రమే ఓకే చేస్తున్నట్లు తెలిపింది. ఇటీవల తమిళ హీరో శివ కార్తికేయన్ నటించబోయే ఓ సినిమా ఆఫర్ ఆమె వద్దకు వచ్చిందని.. అయితే, ఆమె దాన్ని రిజెక్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా లేదని తెలుస్తోంది.

# టాలీవుడ్‌పై సూర్య కన్ను



తమిళ స్టార్ హీరో సూర్య నటించే ప్రతి సినిమాని తెలుగులోనూ డబ్ చేసి రిలీజ్ చేస్తుంటారు. ఆయనకు టాలీవుడ్‌లో ఉన్న ఫాలోయింగ్ గురించి అందరికీ తెలిసిందే. హిట్, ఫ్లాప్‌తో సంబంధం లేకుండా సూర్య సినిమాలను ఇక్కడ మంచి బజ్‌తో రిలీజ్ చేస్తారు. అయితే, గత కొంతకాలంగా సూర్య నటించిన ఏ సినిమా టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర చెప్పుకోదగ్గ స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈసారి తెలుగు మార్కెట్‌పై సూర్య ఫోకస్ పెంచినట్లుగా తెలుస్తోంది. ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రెట్రో' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్ట్ చేస్తుండటంతో ప్రేక్షకుల్లో ఈ మూవీపై సాలిడ్ బజ్ క్రియేటైంది. ఇక కార్తీక్ సుబ్బరాజ్‌కీ తెలుగునాట మంచి క్రేజ్ ఉంది. దీంతో రెట్రో చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ విషయంలో చిత్ర యూనిట్ ఎక్స్‌ట్రా కేర్ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.


ఈ సినిమా కోసం సూర్య స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంటున్నాడని.. తెలుగు భాషను ఈసారి మరింత పర్ఫెక్ట్‌గా మాట్లాడేందుకు ఆయన కష్టపడు తున్నాడట. ఇక సినిమా ప్రమోషన్స్‌ను తెలుగులో భారీగా నిర్వహించేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోందట. ఈ సినిమాతో టాలీవుడ్‌లో సాలిడ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని సూర్య ప్లాన్ చేస్తున్నాడు. ఇక సినిమాలో అందాల భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. మే 1న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయిన 'రెట్రో' తెలుగు మార్కెట్‌లో ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# డ్రాగన్‌గా జూ.ఎన్టీఆర్!?



జూ.ఎన్టీఆర్ రీసెంట్‌గా దేవర మూవీతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు. దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో వచ్చిన సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఇక సినిమా ఇచ్చిన సక్సెస్‌తో తారక్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్-2'లో నటిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత, ఆయన తన నెక్స్ట్ చిత్రాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో చేయనున్నాడు. ఇప్పటికే ఎన్టీఆర్-నీల్ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. తారక్‌లాంటి పవర్‌హౌజ్‌తో ప్రశాంత్ నీల్ ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని.. ఫిబ్రవరి 17నుంచి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుందని తెలుస్తోంది. ఈ షూటింగ్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేయనున్నారట. వికారాబాద్ అడవులు, పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరగనుందని తెలుస్తోంది. ఇక ఈ షూటింగ్‌లో ఎన్టీఆర్ మార్చి నెలలో జాయిన్ కానున్నట్లు తెలుస్తోంది. రుక్మిణి వాసంత్ హీరోయిన్‌గా నటించనున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను పెట్టాలని మేకర్స్ భావిస్తున్నారు.

# హ్యాట్రిక్ తహతహ



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. భాషతో సంబంధం లేకుండా ప్రతి ఇండస్ట్రీలో ఆమెకు సాలిడ్ క్రేజ్ ఏర్పడింది. దీంతో స్టార్ హీరోలంతా ఆమెతో సినిమా చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక రీసెంట్‌గా 'పుష్ప 2' మూవీతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ అందుకుంది ఈ బ్యూటీ. పాన్ ఇండియా మూవీగా వచ్చిన 'పుష్ప 2' మూవీ ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులను తిరగరాస్తూ బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. గతేడాది 'యానిమల్' మూవీలో రణ్‌బీర్ కపూర్ సరసన హీరోయిన్‌గా రష్మిక నటించగా, ఆ మూవీ కూడా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది.

ఇలా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర బ్యాక్ టు బ్యాక్ రెండు బ్లాక్‌బస్టర్లు అందుకున్న రష్మిక, ఇప్పుడు హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ హీరోగా తెరకెక్కిన హిస్టారికల్ చిత్రం 'ఛావా' ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాలో విక్కీకౌశల్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో నటిస్తుండగా, రష్మిక మహారాణి యేసుభాయి పాత్రలో నటిస్తోంది. ఈ సినిమాపై బాలీవుడ్ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేటైంది. దీంతో రష్మిక ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తెనాలి రామకృష్ణగా నాగచైతన్య!



'తండేల్'తో మంచి విజయాన్ని అందుకున్న హీరో నాగచైతన్య, డైరెక్టర్ చందూ మొండేటి మరో సినిమాకి రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ విషయాన్ని తండేల్ సక్సెస్ ఈవెంట్లో దర్శకుడు ప్రకటించారు. "నాగార్జున సర్.. చైతన్యకు హిట్ రావడంపై మీరెంత సంతోషంగా ఉన్నారో నాకు తెలుసు. మీకంటే రెట్టింపు ఆనందంలో మేం ఉన్నాం. ఇది మొదలు ఇకపై అన్ని సిక్సర్లే. 'తండేల్ కథను సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ అర్థం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేదు. ఈ స్టోరీ ఆయన మ్యూజిక్ రూపంలోనే తెరపైకి వచ్చింది. తర్వాత నన్ను బాగా నమ్మింది ఎడిటర్ నవీన్ నూలి. ఈ కథకు మేం ఎమోషనల్‌గా కనెక్ట్ అయినట్టే ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు.

గతంలో నేను తెరకెక్కించిన 'సవ్యసాచి'తర్వాత నిర్మాత బన్నీ వాసు నాకుఈ సినిమా అవకాశం ఇచ్చారు.అల్లు బరవింద్‌లోనాకుచాలా మంచి క్వాలిటీస్ కనిపించాయి.శోబిత (నటి, నాగ చైతన్య భార్య) మీరు తెలుగు బాగా మాట్లాడతారు. ఆ తెలుగు ను హీరోకి కూడా ట్రాన్స్ఫర్ చేసేయండి. ఎందుకంటే మేం భవిష్యత్తులో హిస్టారికల్ మూవీ చేయబోతున్నాం. అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'తెనాలి రామకృష్ణ' సినిమాను ఈ తరానికి తగ్గట్టు తీర్చిదిద్దుతాం. ఏఎన్నార్ అంతటి అభినయం మళ్లీ నాగచైతన్య చేస్తారు. మనం చూడబోతున్నాం" అని అన్నారు.